News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :92 | ఖమ్మం | ఆదివారం, మే 17, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad


## తెలంగాణలో మూడు రోజుల్లో వర్షాలు

- 30-40 కి.మీ వేగంతో ఈదురుగాలులు
- తెలంగాణకు వర్ష సూచన
- శని, ఆదివారాల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తాయన్న ఐఎండీ
- ఈనెల 26న రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందన్న వాతావరణశాఖ



హైదరాబాద్

రాగల మూడు రోజుల్లో రాష్ట్రంలో ఒకటి లేదా రెండు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇవాళ, రేపు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురుస్తాయని వాతావరణశాఖ అధికారి ధర్మరాజు తెలిపారు. ఆ ప్రాంతాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, నారాయణపేట్?లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుసే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలో రానున్న రెండు, మూడు రోజుల్లో పలుచోట్ల గరిష్ఠ ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని ఐఎండీ అధికారి - మిగతా2లో



## డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ టాప్

- ప్రజాస్వామ్యానికి మనది మాతృదేశం: ప్రధాని మోదీ
- ది హేగ్‌లో ప్రవాస భారతీయులతో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం
- భారత్, నెదర్లాండ్స్ కలిసి భవిష్యత్ సరఫరా వ్యవస్థపై దృష్టి
- సెమీకండక్టర్ తయారీలో భారత్ కీలక ముందడుగు వేసిందన్న మోదీ

# దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైంది



- పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే
- పెట్రోల్, డీజిల్ ధరల పెంపు సమర్థనీయం కాదన్న రేవంత్‌రెడ్డి
- ఇంధన ధరల పెంపు వల్ల అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావమని వ్యాఖ్య
- మోదీ ప్రభుత్వ నిర్ణయం వల్ల నిత్యావసరాల ధరలకు రెక్కలు
- మోదీ సర్కార్ అసమర్థ పాలన, అనాలోచిత విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైంది

హైదరాబాద్

పెట్రోల్, డీజిల్ ధరల పెంపు సామాన్యుల పాలిట పిడుగుపాటులా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యావసర ధరలు పెరుగుతాయని, అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం పడుతుందన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మోదీ సర్కార్ అసమర్థ పాలన, అనాలోచిత విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని, యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలిందని - మిగతా2లో

## ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయాలి

- లేకుంటే మోదీ బాధ్యత వహించాలి
- 'నీట్' లీకేజీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- బీజేపీ, ఆర్ఎస్ఎస్ కలిసి భారత విద్యా వ్యవస్థను నాశనం చేశాయి
- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణమే బర్తరఫ్ చేయాలి




## జూన్ 15 నుంచి తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ

- సీఈవో సుదర్శన్‌రెడ్డి
- వచ్చే నెల 15 నుంచి రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ మొదలవుతుందన్న సీఈవో సుదర్శన్ రెడ్డి
- జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ చేస్తామని వెల్లడి



హైదరాబాద్

ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటం, అర్హులకు చోటు కల్పించడమే సర్ (ఎస్ఐఆర్) ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 25 ఏళ్ల తర్వాత సర్ ప్రక్రియ జరగబోతున్నారు. వచ్చే 15 నుంచి ప్రారంభమయ్యే సర్ ప్రక్రియ వివరాలను ఆయన హైదరాబాద్‌లో వెల్లడించారు. - మిగతా2లో



## సీబీఎస్ఈ కీలక నిర్ణయం 9, 10 తరగతుల్లో మూడు భాషల విధానం

- సీబీఎస్ఈలో 2026 జులై 1 నుంచి కొత్త నిబంధనలు అమలు
- త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టిన సీబీఎస్ఈ
- 10వ తరగతికి మాత్రం మినహాయింపు ఇచ్చిన బోర్డు
- మూడు భాషల్లో రెండు భారతీయ భాషలు ఉండాలని నిబంధన

# కేబినెట్ రీ లోడింగ్ టెన్షన్

- ముఖ్యమంత్రి తన కేబినెట్‌ను ప్రక్షాళన చేసేందుకు సిద్ధమవుతున్నారనే వార్తలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు
- కేవలం ఖాళీలను భర్తీ చేయడమే కాకుండా, పనితీరు ఆధారంగా మంత్రుల శాఖలను మార్చడం లేదా కొందరిని తప్పించడం వంటి కఠిన నిర్ణయాలు హైకమాండ్ తీసుకోబోతోందని తెలుస్తోంది
- దీంతో రాష్ట్ర మంత్రుల్లో ఒకరకమైన అభద్రతా భావం, ఉత్కంఠ నెలకొన్నాయి
- ప్రభుత్వ పనితీరును పరుగులు పెట్టించాలనే లక్ష్యంతో అధిష్ఠానం ఇప్పటికే మంత్రులందరి ప్రగతి నివేదికలను తెప్పించుకున్నట్లు సమాచారం
- కొన్ని శాఖలు ఇప్పటికీ ముఖ్యమంత్రి వద్దే ఉండటం వల్ల పాలనాపరమైన జాప్యం జరుగుతోందన్న విమర్శలను చెరిపివేసేందుకు పూర్తి స్థాయి క్యాబినెట్ దిశగా అడుగులు పడుతున్నాయి



హైదరాబాద్

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అందరి కళ్లు సచివాలయం వైపే ఉన్నాయి. ప్రభుత్వం కొలువుదీరి రెండున్నర ఏళ్లు పూర్తయిన తరుణంలో, ముఖ్యమంత్రి తన కేబినెట్‌ను ప్రక్షాళన చేసేందుకు సిద్ధమవుతున్నారనే వార్తలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. కేవలం ఖాళీలను భర్తీ చేయడమే కాకుండా, పనితీరు ఆధారంగా మంత్రుల శాఖలను మార్చడం లేదా కొందరిని తప్పించడం వంటి కఠిన నిర్ణయాలు హైకమాండ్ తీసుకోబోతోందని తెలుస్తోంది. దీంతో రాష్ట్ర మంత్రుల్లో ఒకరకమైన అభద్రతా భావం, ఉత్కంఠ నెలకొన్నాయి.ప్రభుత్వ పనితీరును పరుగులు పెట్టించాలనే లక్ష్యంతో అధిష్ఠానం ఇప్పటికే మంత్రులందరి ప్రగతి నివేదికలను తెప్పించుకున్నట్లు సమాచారం. ముఖ్యంగా - మిగతా2లో



## బండి భగీరథ్‌పై లుకౌట్ నోటీసులు జారీ

- స్నేహితులు, బంధువుల ఇళ్లపై నిఘా
- బండి భగీరథ్‌పై లుకౌట్ నోటీసులు జారీ
- భగీరథ్‌తో టచ్‌లో ఉన్నవారిపై పోలీసుల నిఘా
- భగీరథ్ స్నేహితులు, బంధువుల ఇళ్లపై నిఘా

హైదరాబాద్

తెలంగాణలో సంచలనం సృష్టించిన కేంద్ర మంత్రి కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో పోలీసుల దర్యాప్తు వేగవంతం చేశారు. పరారీలో ఉన్న బండి భగీరథ్ కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. అతను దేశం దాటి పోకుండా లుక్ అవుట్ నోటీసులు - మిగతా2లో

## పోలీసుల ఎదుట లొంగిపోయిన బండి భగీరథ్

- పోలీసులకు అప్పగించాం: బండి సంజయ్
- బండి భగీరథ్‌ను అరెస్ట్ చేశాం: సీపీ

## చరిత్రలో ఉంటారో లేదో పాక్ నిర్ణయించుకోవాలి



- దాయాది దేశానికి భారత ఆర్మీ చీఫ్ స్ట్రాంగ్ వార్నింగ్
- అమాయక పర్యటకులపై పహల్గాంలో గతేడాది ఉగ్రదాడి
- ఈ క్రమంలో పాక్‌కు ఆపరేషన్ సిందూర్‌తో ధీటుగా బదులిచ్చిన ఇండియా

## బొద్దింకల్లా మారిన నిరుద్యోగులు



- తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన సీజేఐ
- ఓ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యలపై దుమారం
- వాటిపై వివరణ ఇచ్చిన సీజేఐ
- తన వ్యాఖ్యలను వక్రీకరించారని వెల్లడి

# దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైంది

-మొదటిపేజీ తరువాయి

దుయ్య బట్టారు. పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందన్నారు.

**తక్షణమే ఇంధన ధరలు తగ్గించాలని డిమాండ్**

ఇరాన్–ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమేనని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని చెప్పుకుంటున్న మోదీ ప్రభుత్వం, ధరల పెంపును ఎలా సమర్థించుకుంటుందని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాల ఎన్నికల ముందు ధరలు పెంచమని పదే పదే చెప్పి, ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవక ముందే బాదుడు మొదలు పెట్టారని ధ్వజమెత్తారు. పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. "నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని ఈ నిర్ణయం అనేక రంగాల పై వ్యతిరేక ప్రభావం చూపుతుందని" సీఎం రేవంత్?రెడ్డి అన్నారు. నిత్యావసరాల ధరలు పెరిగి



సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుంది. మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైంది. ఆత్మ నిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప ఫలితాలు తెచ్చిన పాలసీ కాదు అన్నది తేలిపోయింది. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయి. యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించింది. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలింది. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోంది. ఇప్పుడు ఆ పతనం పరాకాష్ఠకు చేరింది.

ఈ పరిస్థితుల్లో ఇరాన్ – ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే. ప్రపంచంలో భారత్?ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుంది!? అని రేవంత్ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం "పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం" అని పదే పదే ప్రకటించింది. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే రూ.3 కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోదీ అబద్ధాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారు. ఇది విశ్వాస ఘాతుకం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాను" అంటూ సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.

# తెలంగాణలో మూడు రోజుల్లో వర్షాలు

-మొదటిపేజీ తరువాయి

ధర్మరాజు తెలిపారు. 26న కేరళం తీరాన్ని తాకనున్న రుతుపవనాలు : ఈ నెల 26వ తేదీన నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవుల మీదుగా కేరళం తీరాన్ని తాకుతాయని, అక్కడి నుంచి నాలుగైదు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశిస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి ధర్మరాజు తెలిపారు. ఇవాళ ఆగ్నేయ అరేబియన్ సముద్రంలో కొన్ని ప్రాంతాలు, నైరుతి బంగాళాఖాతంలోని చాలా ప్రాంతాలు అండమాన్ నికోబార్ దీవులలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించినట్లుగా వెల్లడించారు.

నైరుతి బంగాళాఖాతం ప్రాంతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం బలహీనపడుతుందని దీనికి అనుబంధంగా ఉన్న చక్రవాత ఆవర్తనం సగటు సముద్రమట్టం నుంచి 4.5 కిలోమీటర్ల ఎత్తువరకు కొనసాగుతుందని ఐఎండీ తెలిపింది. హైదర్షబాద్?లో పగటి పూట ఉష్ణతీవ్రత పెరుగుదలతో పాటు రాత్రిపూట నమోదయ్యే కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా సుమారు 30 డిగ్రీల వరకు నమోదవుతున్నాయని పేర్కొంది. దీనివల్ల అసౌకర్యమైన వాతావరణ పరిస్థితి, వేడిమి వాతావరణం, ఉక్కపోత లాంటి పరిస్థితి ఉంటుందని వివరించారు. ఎక్కువ జనసాంద్రత కలిగినటువంటి హైదరాబాద్‌లో పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని తెలిపారు. ఆదిలాబాద్, మెదక్‌లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని చెప్పారు.

**నెల చివరలో వడగాలులు వీచే అవకాశం**

ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లుగా వాతావరణ అధికారి ధర్మరాజు వెల్లడించారు. మహబూబ్‌నగర్, గద్వాల, నారాయణపేట జిల్లాల్లో 41–44 డిగ్రీలు, మిగతా జిల్లాల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లుగా తెలిపారు. నెలాఖరుకి



ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో పాటు వడగాల్పులు వీస్తాయని వివరించారు. వడదెబ్బ నుంచి కాపాడుకునేందుకు ప్రజలు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు.

ఎండతీవ్రత ఎక్కువగా ఉదయం 11 గంటల తర్వాత, 4 గంటల వరకు కొనసాగుతుందని కనుక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఉమ్మడి ఆదిలాబాద్?, ఆసిఫాబాద్?, నిర్మల్, నిజామాబాద్, మెదక్?లలో అధిక ఉష్ణతీవ్రతలు కొనసాగుతాయని ఐఎండీ తెలిపింది. రానున్న రెండు రోజుల్లో ఎండల తీవ్రత స్వల్పంగా పెరిగే అవకాశం ఉందన్నారు. వీటికి సంబంధించి ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా వడదెబ్బకు గురికాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. "రాష్ట్రంలో ఒకటి రెండు జిల్లాల్లో ఇవాళ, రేపు తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పలుచోట్ల కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో రానున్న మూడు రోజులలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమేపి రెండు నుంచి మూడు డిగ్రీలు పెరుగుతాయని అంచనాలున్నాయి. శని, ఆదివారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో రుములు మెరుపులతో పాటు 30 నుంచి 40 కి.మి. వేగంతో ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈనెల 26 నాటికి రుతుపవనాలు కేరళం తీరాన్ని తాకే అవకాశం ఉంది"

# కేబినెట్ రీ లోడింగ్ టెన్షన్...

-మొదటిపేజీ తరువాయి

కీలకమైన రెవెన్యూ, హోం, విద్యుత్ వంటి శాఖల పనితీరుపై మిశ్రమ స్పందన వస్తోంది. ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తగ్గించడానికి, ఎన్నికల హామీల అమలులో వేగం పెంచడానికి సమర్థులైన వారికి కీలక బాధ్యతలు అప్పగించాలని సీఎం భావిస్తున్నారు. కొన్ని శాఖలు ఇప్పటికీ ముఖ్యమంత్రి వద్దే ఉండటం వల్ల పాలనాపరమైన జాప్యం జరుగుతోందన్న విమర్శలను చెరిపివేసేందుకు పూర్తి స్థాయి క్యాబినెట్ దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ పునర్వ్యవస్థీకరణ వార్త సీనియర్ మంత్రులను కలవరపెడుతోంది. తాము గత 30 నెలలుగా ఒక శాఖపై పట్టు సాధించి, క్షేత్రస్థాయిలో యంత్రాంగాన్ని గాడిలో పెట్టామని, ఇప్పుడు శాఖ మార్చితే మళ్లీ మొదటి నుంచి ప్రారంభించాల్సి వస్తుందని కొందరు సీనియర్లు వాదిస్తున్నారు. తమ శాఖలను మార్చవద్దని ఇప్పటికే అధిష్టానానికి, ముఖ్యమంత్రికి మొరపెట్టుకున్నట్లు సమాచారం. మరోవైపు, ప్రస్తుతం ప్రాధాన్యత లేని శాఖల్లో ఉన్న మంత్రులు మాత్రం తమకు ఈసారైనా మెరుగైన బాధ్యతలు దక్కుతాయని ఆశగా ఉన్నారు. ముఖ్యంగాయాక్టివ్‌గా ఉంటూ పార్టీ వాయిస్‌ను బలంగా వినిపిస్తున్న వారికి ప్రమోషన్ దక్కే అవకాశం కనిపిస్తోంది. ఈ ప్రక్షాళనలో కేవలం పనితీరు మాత్రమే కాకుండా రాజకీయ, సామాజిక సమీకరణాలు కీలక పాత్ర పోషించనున్నాయి. ప్రస్తుతం ఉన్న ఖాళీలను భర్తీ చేసే క్రమంలో సామాజిక



సమతుల్యతను పాటించాల్సి ఉంటుంది. ఏఐసిసి ఇచ్చే లీకులు, కార్యకర్తల ఫీడ్‌బ్యాక్ ఆధారంగానే తుది జాబితా ఉంటుందని స్పష్టమవుతోంది. పనితీరు ఆశించిన స్థాయిలో లేని మంత్రులకు పదవీ గండం పొంచి ఉందనే ప్రచారం వారిలో నిద్రలేకుండా చేస్తోంది. మొత్తానికి తెలంగాణ కేబినెట్ విస్తరణ లేదా పునర్వ్యవస్థీకరణ అనేది కేవలం అడ్మినిస్ట్రేటివ్ మార్పు మాత్రమే కాదు, ఇది రాబోయే ఎన్నికలకు పార్టీని సిద్ధం చేసే ఒక వ్యూహాత్మక చర్య. ఒకవైపు పదవులు ఊడతాయనే వణుకు, మరోవైపు కొత్త శాఖలు దక్కుతాయనే ఆశల మధ్య తెలంగాణ రాజకీయం ఇప్పుడు వెయిట్ అండ్ వాచ్ మోడ్‌లోకి వెళ్లిపోయింది. హైకమాండ్ తీసుకునే నిర్ణయం ప్రభుత్వంపై ప్రజల అభిప్రాయాన్ని ఏ విధంగా మారుస్తుందో వేచి చూడాలి.

## పోలీసుల ఎదుట లొంగిపోయిన బండి భగీరథ్

**హైదరాబాద్:** పేట్‌బషీరాబాద్‌లో నమోదైన పోక్సో కేసులో బండి భగీరథ్.. పోలీసుల ఎదుట లొంగిపోయారు. అడ్వకేట్ల సమక్షంలో పోలీసుల ఎదుట లొంగిపోయారు. శనివారం రాత్రి లాయర్ల సమక్షంలో బండి భగీరథ్‌ను కుటుంబ సభ్యులే పోలీసులకు అప్పగించారు. కాసేపట్లో బండి భగీరథ్‌ను జడ్జి ముందు హాజరు పరిచే అవకాశం ఉంది.

**పోలీసులకు అప్పగించాం: బండి సంజయ్**

'చట్టంపైన గౌరవంతోనే మా అబ్బాయిని పోలీసులకు అప్పగించా. ఏ తప్పు చేయలేదని మా అబ్బాయి చెబుతున్నాడు. ఆధారాలను చూపేందుకే పోలీసులకు అప్పగింతలో జాప్యం జరిగింది' అని పేర్కొన్నారు బండి సంజయ్.

తనకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని, అందుచేత ఏ తప్పూ చేయని తన కుమారుడు పోలీసులకు లొంగిపోయాడన్నారు బండి సంజయ్. చట్టం ముందు అంతా సమానమేనని, ప్రతీ ఒక్కరూ చట్టాన్ని గౌరవించాల్సిందేనని బండి సంజయ్ స్పష్టం చేశారు.

**బండి భగీరథ్‌ను అరెస్ట్ చేశాం: సీపీ**

బండి భగీరథ్‌ను అరెస్ట్ చేశామని సైబరాబాద్ సీపీ రమేష్‌రెడ్డి స్పష్టం చేశారు. భగీరథ్‌ను గాలించే క్రమంలో అరెస్ట్ చేశామన్నారు. నార్సింగ్‌లోని పోలీస్ అకాడమీ వద్ద భగీరథ్‌ను అరెస్ట్ చేశామన్నారు. అటు తర్వాత పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్నామన్నారు సీపీ ఇదిలా ఉంచితే, బండి భగీరథ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. మేడ్చల్ కోర్టులో బాధితురాలు.. మేజిస్ట్రేట్ ఎదుట వాంగ్మూలం ఇచ్చింది. బాధితురాలి తల్లిదండ్రుల స్టేట్‌మెంట్ కూడా కోర్టు రికార్డ్ చేసింది. ఇప్పటికే రెండుసార్లు స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేశారు. కేసు తీవ్రత దృష్ట్యా స్వయంగా రంగంలోకి దిగిన న్యాయమూర్తి.. బాలిక స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. బాలిక తల్లిదండ్రుల నుంచి కూడా విడివిడిగా జడ్జి.. స్టేట్‌మెంట్ తీసుకున్నారు. బాధిత కుటుంబం నుంచి న్యాయస్థానం కీలక వివరాలు సేకరించింది. మూడోసారి స్టేట్‌మెంట్ ప్రక్రియ.. ?కేసు దర్యాప్తులో అత్యంత కీలకంగా మారింది. న్యాయమూర్తి సేకరించిన స్టేట్‌మెంట్ ఆధారంగా తదుపరి విచారణ మరింత వేగవంతం కానుంది.

## జూన్ 15 నుంచి తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రంలో వచ్చే నెల 15 నుంచి సర్ ప్రక్రియ మొదలవుతుందని సుదర్శన్ రెడ్డి తెలిపారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ చేస్తారని వివరించారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటర్‌కు రెండేసి ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారని చెప్పారు. ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశముందని తెలిపారు.

**అనర్హులను తొలగించడమే సర్ లక్ష్యం**

ఓటరు జాబితా డ్రాఫ్ట్‌ను రాజకీయ పార్టీలకు ఇవ్వడంతో పాటు వెబ్‌సైట్‌లోనూ పెడతామన సీఈఓ సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌పై జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు తెలపవచ్చని, అభ్యంతరాలు పరిశీలించాక అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామని పేర్కొన్నారు. ఓటర్ జాబితాలో అనర్హులను తొలగించడమే సర్ లక్ష్యమని వెల్లడించారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారని సీఈవో తెలిపారు. ప్రతి ఓటర్‌కు రెండు ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారని, ఒకటి పూర్తి చేసి మళ్లీ బీఎల్‌వోలకు ఇవ్వాలని అన్నారు. ఇంకో ఎన్యుమరేషన్ ఫామ్‌ను ఓటరు దగ్గరే అక్‌నాలెడ్జ్‌ఫామ్‌గా ఉంచుకోవచ్చని చెప్పారు. ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశం ఉందని, జశీవతీం.వఎఱ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫామ్‌లు సేకరించి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో చివరిసారిగా 2002లో ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగిందని సుదర్శన్ రెడ్డి గుర్తు చేశారు. దాదాపు 25 ఏళ్ల తర్వాత మళ్లీ రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ జరగబోతుందని తెలిపారు. "వచ్చే నెల 15 నుంచి రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ మట్నదలవుతుంది. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ చేస్తాం. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారు. ప్రతి ఓటర్‌కు రెండు ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారు. ఒకటి పూర్తి చేసి మళ్లీ మాకు ఇవ్వాలి. ఇంకో ఎన్యుమరేషన్ ఫామ్‌ను ఓటరు దగ్గరే అక్‌నాలెడ్జ్‌ఫామ్‌గా ఉంచుకోవచ్చు. డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌పై జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు తెలపవచ్చు. అభ్యంతరాలు పరిశీలించాక అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురిస్తాం" – సుదర్శన్ రెడ్డి, సీఈవో

## బండి భగీరథ్‌పై లుకౌట్ నోటీసులు జారీ

-మొదటిపేజీ తరువాయి



జారీ చేశారు. అతని ఫోన్ కాల్ డేటా ఆధారంగా బంధువులు, స్నేహితుల ఇళ్లపై పోలీసులు నిఘా పెట్టారు. భగీరథ్ కోసం 5 బృందాలు గాలిస్తున్నాయి. బంజారాహిల్స్‌లోని అతని తండ్రి నివాసానికి వెళ్లిన ఓ బృందం గంటపాటు తనిఖీలు చేసింది. అనంతరం అక్కడి నుంచి పోలీసులు వెళ్లిపోయారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లోని సన్నిహితులు బంధువుల ఇళ్లల్లో మరో మూడు బృందాలు నిఘా పెట్టాయి. వీటితో పాటు కరీంనగర్‌లో మరో బృందం గాలిస్తోంది. ఉదయం నుంచి బండి భగీరథ్ లొంగిపోతారని ప్రచారం సాగింది. సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయం వద్ద, పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్ వద్ద పోలీసులు బందోబస్తు, బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఎలాంటి ఆందోళనకర పరిస్థితులు ఏర్పడవద్దనే కోణంలోనే బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరోవైపు ప్రభుత్వం కూడా ఈ వ్యవహారంలో తీవ్రంగా పరిగణిస్తోంది.

**మరోరోజు విచారణకు వస్తా**

ఈనెల 12 న బండి భగీరథ్ హైకోర్టులో ముందస్తు బెయిల్? పిటిషన్ వేశారు. అదే రోజు పేట్ బషీరాబాద్ పోలీసులు బుధవారం స్టేషన్?కు రావాలని నోటీసులు జారీచేశారు. వీటికి బండి భగీరథ్ గైర్హాజరయ్యారు. తరువాత మరోసారి విచారణకు హాజరవుతానని పేట్ బషీరాబాద్ పోలీసులకు మెయిల్ పంపారు. విచారణకు పూర్తిగా సహకరిస్తామని మెయిల్?లో వెల్లడించారు.

**ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేము**

పోక్సో కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ బండి భగీరథ్ దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవీ దేవి శుక్రవారం రాత్రి 9 గంటల నుంచి దాదాపు అర్ధరాత్రి 12 గంటల వరకు విచారణ చేపట్టారు. ఇరుపక్షాల న్యాయవాదుల వాదనలు విన్న అనంతరం బాలిక వాంగ్మూలం పరిశీలించిన తర్వాత ఈ దశలో ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని న్యాయమూర్తి స్పష్టం చేశారు.

**పారిపోవడం సరైన పద్ధతి కాదు**

మరోవైపు ఇదే కేసు గురించి సీఎం రేవంత్ ?రెడ్డి మాట్లాతుతూ, బండి సంజయ్? తీరు నైతికంగా సరైనది కాదని పేర్కొన్నారు. నేరారోపణలు వచ్చేసరికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడు పారిపోవడం సరైన పద్ధతి కాదని వెల్లడించారు. త్వరగా అతడిని అప్పగించాలని కోరారు. ఈ పరిణామాల తరువాత పోలీసులు ఇవాళ బండి భగీరథ్?పై లుక్? ఔట్ నోటీసులు జారీచేశారు.

## తెలంగాణలో సర్ చిచ్చు

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' చిచ్చు రేపుతోంది. ఓటరు జాబితాల ప్రక్షాళన పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రక్రియ ఇప్పుడు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీల మధ్య యుద్ధానికి దారితీసింది. అయితే, ఈ మొత్తం వ్యవహారంలో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ వహిస్తున్న మౌనం రాజకీయ వర్గాల్లో పెను చర్చకు దారితీస్తోంది. ఓటరు జాబితాలో బోగస్ ఓట్లు, డూప్లికేట్ ఎంట్రీలను తొలగించడమే 'సర్' లక్ష్యమని కేంద్రం చెబుతున్నా, బీజేపీయేతర పార్టీలు మాత్రం దీనిని ఒక రాజకీయ ఆయుధంగా చూస్తున్నాయి. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, బీహార్ రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ తీవ్ర వివాదాలకు కేంద్ర బిందువైంది. పశ్చిమ బెంగాల్లో లక్షలాది మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించారని తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించింది. ముఖ్యంగా అక్రమ వలసదారుల పేరుతో మైనార్టీ వర్గాల ఓట్లు గల్లంతు చేశారని, తద్వారా బీజేపీ లబ్ధి పొందిందనే వాదన బలంగా వినిపించింది. బీహార్ లో కూడా ఆర్‌జేడీ, కాంగ్రెస్ వంటి పార్టీలు సర్ విధానాన్ని వ్యతిరేకించాయి. పారదర్శకత లేని తొలగింపులు ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు అని విమర్శించాయి. ఈ రాష్ట్రాల్లో ప్రతిపక్షాలు వీధుల్లోకి వచ్చి పోరాడితే, తెలంగాణలో పరిస్థితి భిన్నంగా ఉంది. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషన్ను కలిసి ూఎఖీపై తన అభ్యంతరాలను వ్యక్తం చేసింది. పౌరసత్వ చట్టాన్ని సాకుగా చూపి మైనార్టీల ఓట్లను తొలగించవద్దని, 14 రకాల గుర్తింపు కార్డుల్లో దేనిని చూపించినా ఓటరుగా గుర్తించాలని కోరింది. నిజామాబాద్, భైంసా, బోధన్ వంటి ప్రాంతాల్లో మైనార్టీ ఓట్లు ఎక్కువగా ఉండటంతో, అక్కడ 'సర్' ప్రభావం తీవ్రంగా ఉంటుందని కాంగ్రెస్ భావిస్తోంది. దేశవ్యాప్తంగా బీజేపీయేతర పక్షాలు 'సర్'పై గళమెత్తుతుంటే, బీఆర్ఎస్ మాత్రం ప్రేక్షక పాత్రకు పరిమితమైంది. దీని వెనుక బలమైన రాజకీయ లెక్కలు ఉన్నట్లు కనిపిస్తున్నాయి. మైనార్టీల ఓట్ల కోసం 'సర్'ను వ్యతిరేకిస్తే, మెజారిటీ హిందూ ఓటర్లలో వ్యతిరేకత వస్తుందని కేసీఆర్ భావిస్తున్నారనే సందేహం కలుగుతోంది. ఇప్పటికే మైనార్టీలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపడంతో, ఇప్పుడు వారి కోసం పోరాడి ఉన్న హిందూ ఓట్లను పోగొట్టుకోవడం ఎందుకని బీఆర్ఎస్ భావిస్తుండవచ్చు. ఇటీవల ప్రధాని మోడీ పర్యటనపై కూడా బీఆర్ఎస్ పెద్దగా స్పందించలేదు. 'సర్' వంటి విధానపరమైన అంశాల్లో బీజేపీని విమర్శించకపోవడం ద్వారా, కేంద్రంతో సన్నిహితంగా ఉండాలని చూస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. పాతబస్తీ వంటి చోట్ల ఎంఐఎం బలంగా ఉంది. అక్కడ ఓట్లు తొలగించినా ఎంఐఎంకే నష్టం తప్ప తమకేమీ కాదనే ధీమా కూడా బీఆర్ఎస్‌లో ఉండవచ్చు. ఒకవైపు కాంగ్రెస్ తన ఓటు బ్యాంకును కాపాడుకోవడానికి ఎన్నికల సంఘం చుట్టూ తిరుగుతోంది. ఎంఐఎం తనదైన శైలిలో పోరాటానికి సిద్ధమవుతోంది. కానీ, రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ వంటి పార్టీ, ఇంతటి కీలకమైన అంశంపై నోరు విప్పకపోవడం ప్రజాస్వామ్యవాదులను విస్మయానికి గురిచేస్తోంది. ఓటర్ల తొలగింపు ప్రక్రియ పూర్తయ్యాక, తుది జాబితా వచ్చాక కూడా బీఆర్ఎస్ ఇదే మౌనాన్ని కొనసాగిస్తే.. ఆ పార్టీ కేవలం రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల ఓటు హక్కుపై ఆసక్తి లేదని స్పష్టమవుతుంది. బీఆర్ఎస్ మౌనం.. బీజేపీకి పరోక్షంగా సహకరించడమే అవుతుందనే విమర్శలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఆ పార్టీ నాయకత్వంపై ఉంది. ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో 'సర్' చుట్టూ జరుగుతున్న ఈ లొల్లి, రాబోయే ఎన్నికల ముఖచిత్రాన్ని మార్చేలా కనిపిస్తోంది.

# నేడు కరెంటు బంద్

- ప్రజలు సహకరించాలీ, ఏ ఈ




**మే 06 (సి కే న్యూస్) చేగుంట** : చేగుంట మండల కేంద్రంలోనీ గల సబ్ స్టేషన్ లో 33/11 / కె.వి మరమ్మతుల కారణంగా ఆదివారం నాడు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలగనుంది ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వివిధ గ్రామాలు చందాయిపేట, మక్కరాజ్ పేట కసాన్ పల్లి సబ్స్టేషన్లో పరిధిలో చుట్టుపక్కల గ్రామాల్లో విద్యుత్ నిలిపివేయినట్లు ఏఈ వెంకట అప్పారెడ్డి, తెలిపారు సుమారుగా 04 గంటల సమయం నిలిపివేయడంతో ప్రజలు సహకరించాలని వారు కోరారు,

# కందిమల్ల నగేష్ ను అభినందించిన రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మండల పరిధిలోని నాగులంచ గ్రామానికి చెందిన కందిమల్ల నగేష్ సన్నాఫ్ సైదులు ఇంటర్మీడియట్లో సెకండ్ ఇయర్ మధిర మండలం రామకృష్ణాపురం మహాత్మ జ్యోతి బా పూలే కళాశాల లో ఇంటర్మీడియట్ లో 980/1000 అత్యధిక ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించి,శుభాకాంక్షలు తెలిపారు.

# చింతకాని మండల కేంద్రం లో జాతీయ డెంగ్యూ దినోత్సవం.,.

- చింతకాని మండలం వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో.




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు జిల్లా మలేరియా అధికారి సూచనల ప్రకారం చింతకాని మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతకాని నందు డెంగ్యూ వ్యాధిపై ముందుగా డెంగ్యూ వ్యాధిపై ప్రతిజ్ఞను చేపించనైనది . ప్రతిజ్ఞ అనంతరం చింతకాని మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించడం జరిగినది.. ర్యాలీఅ అనంతరం ప్రజల్లో డెంగ్యూ వ్యాధిపై అవగాహన వ్యాధి లక్షణాలు ముఖ్యంగా ఇది ఎడిస్ ఈజిప్ట్ దోమ వలన తీవ్ర జ్వరం విపరీతమైన తలనొప్పి మరియు కండరాలు బిగుతుగా కనుగుడ్లు గుంజినట్టు శరీరంపై ఎరుపు మచ్చలు తీవ్రమైన విరేచనాలు రక్తంతో కూడినది మరియు డిహైడ్రేషన్ ఉన్నచో వెంటనే రీహైడ్రేషన్ చేపించుకుంటూ వంటి లక్షణాలు ఇటువంటి లక్షణాలు ఉన్నచో వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించవలసిందిగా వెంటనే రక్త.పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకోవాలని తెలియజేసినారు. ముఖ్యంగా వర్షాకాల సీజన్లో పరిసరాలు శుభ్రంగా ఉంచుకొని దోమలు కుట్టకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని దోమల వ్యాప్తిని అరికట్టగలరు. అదేవిధంగా మండల నోడల్ అధికారి కృష్ణారావు మాట్లాడుతూ వర్షాకాల ప్రారంభ దశ నుండే ప్రతి మంగళవారం శుక్రవారం నీతి యొక్క సంపుల్ని నీటి ప్రతి వారానికి రెండుసార్లు శుభ్రంగా బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేసుకున్నట్లయితే ఈ డెంగ్యూ దోమకు సంబంధించిన లార్వాను అరికట్టి డెంగ్యూ మరియు చికెన్ గున్యా వ్యాధిని త్వరగా అరికట్టవచ్చునని ఎక్కడైనా ఇంకుడు గుంటలు కానీ పాడు అయిన బావులు వాడని బావులు గాని ఉన్నట్లయితే ముందస్తు చర్యలో భాగంగా వాటిలో రంప పొట్టుతో చేసినటువంటి ఆయిల్ బాల్స్ మడ్ ఆయిల్ లో ముంచి వేసినట్లయితే లార్వా దశలోనే అరికట్టవచ్చునని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక్ డాక్టర్ శ్రీదేవి మరియు ఫార్మసిస్ట్ శ్రీనివాస్ రమాదేవి హేమలత సిరాజ్ భారతి లక్ష్మి మొదలైన వారు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి.....

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- ప్రతి ఇంటికి బీఎల్‌వో చేరుకొని పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలి
- నిజమైన ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం** ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

శనివారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ కార్యక్రమం, మ్యాపింగ్ పురోగతిని సమీక్షించారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారులు తమ బృందాలను సమన్వయం చేసుకుని మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఎస్ఐఆర్ షెడ్యూల్ ప్రకారం జూన్ 15 నుండి 24 వరకు సన్నాహక చర్యలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కాలంలో బీఎల్ఓ లు, ఎన్నికల సిబ్బందికి ఎస్ఐఆర్‌పై పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి బీఎల్ఓకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హమైన ఓటరుని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.

జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, కొత్త క్లెయిమ్‌లు, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించాలని, ఎటువంటి ఫిర్యాదును నిర్లక్ష్యంచేయరాదని సూచించారు. జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ జరుగుతుందని, సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు.

మ్యాపింగ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కేవలం ఇళ్ల గుర్తింపు, వ్యక్తుల గుర్తింపుకు మాత్రమే పరిమితం కావాలని స్పష్టం చేశారు.

అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ గత వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో మంచి పురోగతి సాధించామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఇచ్చిన అన్ని సూచనలను అధికారులు పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు.

ప్రజల వద్ద నివాస ధ్రువీకరణకు సంబంధించిన ధ్రువపత్రాలు లేని సందర్భాల్లో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం వ్యవహరించాలని సూచించారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో స్థానిక పరిస్థితులపై పూర్తి అవగాహన, పట్టు ఉన్న సమర్థులైన బీఎల్‌వోలను నియమించాలని ఆదేశించారు.

ఏ ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా అత్యంత జాగ్రత్తగా పనిచేయాలని తెలిపారు. అన్ని బీఎల్‌వోలకు పూర్తిస్థాయి శిక్షణ అందించాలని, క్షేత్రస్థాయిలో ప్రజలతో మాట్లాడే సమయంలో ఎవరూ నిర్లక్ష్యంగా లేదా అనవసర వ్యాఖ్యలు చేయరాదని స్పష్టం చేశారు.ఏదైనా ఓటరు పేరు జాబితాలో లేకపోతే అందుకు గల కారణాన్ని స్పష్టంగా తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం యొక్క ప్రధాన అజెండా అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా చూడటమేనని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

ప్రతి అభ్యంతరం, క్లెయిమ్, దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పూర్తిస్థాయిలో పరిశీలించి పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బీఎల్‌వోలు, ఎన్నికల సిబ్బంది ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ అన్సారి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా డెయిరీ అమలుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలి...

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- నిధులు వృథా కాకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలి
- గ్రామ, మండల స్థాయిలో మౌళిక సదుపాయాల అభివృద్ధి పనులు సమాంతరంగా చేపట్టాలి
- ఉపాధి హామీ ద్వారా మౌళిక సదుపాయాల పనులకు వెంటనే పరిపాలనా అనుమతులు పొందాలి
- ఇందిరా మహిళా డెయిరీపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమం అమలుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రతి శాఖకు కేటాయించిన లబ్ధిదారుల లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ విడుదల అనంతరం అందుబాటులో ఉన్న నిధుల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, పశువుల యూనిట్ల గ్రౌండింగ్‌కు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమానికి సంబంధించి బడ్జెట్ త్వరగా విడుదలయ్యేలా ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, మైనారిటీ శాఖల ఉన్నతాధికారులతో జిల్లా కలెక్టర్ ఫోన్ ద్వారా మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరారు. విడుదలైన నిధులు సక్రమంగా వినియోగం అయ్యేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని, యూనిట్లు నిర్దేశిత కాల వ్యవధిలో గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిధులు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమానికి అవసరమైన గ్రామ స్థాయి, మండల స్థాయి మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను సమాంతరంగా చేపట్టాలని, దీనిపై సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన మౌళిక సదుపాయాల అభివృద్ధి పనులకు అవసరమైన పరిపాలనా అనుమతులు వెంటనే పొందాలని సూచించారు. కొంతమంది లబ్ధిదారులకు అవసరమైన పశువుల షెడ్ల నిర్మాణాలను ఉపాధి హామీ క్రింద పరిగణనలోకి తీసుకుని, వాటిని నిర్ణీత సమయంలో పూర్తి చేసే విధంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పశువుల షెడ్ల నిర్మాణానికి ప్రారంభంగా వినియోగిస్తున్న డీఎంఎఫ్‌టీఈ నిధులను, ఉపాధి హామీ నిధులు మంజూరైన తర్వాత తిరిగి జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో సభ్యులకు మంజూరైన పశువుల షెడ్ల నిర్మాణాలకు సంబంధించి, ఆసక్తి చూపిస్తూ ముందుండి పనులు చేపట్టే లబ్ధిదారులను ఎంపీడీవోలు గుర్తించాలని ఆదేశించారు. ఫీల్డ్ స్థాయిలో ఇప్పటికే పనులు ప్రారంభమైన లబ్ధిదారుల కోసం అవసరమైన అంచనాలను వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. ప్రగతిశీల లబ్ధిదారులకు పనులు ప్రారంభించేందుకు అడ్వాన్స్ మొత్తాన్ని అందించి, అనంతరం ఉపాధి హామీ నిధులు వచ్చిన తర్వాత ఆ మొత్తాన్ని తిరిగి జమ చేసే విధానాన్ని పారదర్శకంగా, ఖచ్చితంగా పర్యవేక్షించాలని అధికారులకు తెలిపారు. పశువుల షెడ్ల నిర్మాణం పటిష్టంగా, నాణ్యతతో ఉండేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన లబ్ధిదారులకు సోలార్ వ్యవస్థ ఏర్పాటును కూడా చేపట్టాలని ఆదేశించారు. రెడ్కో అధికారులతో సమన్వయం చేసుకుని అర్హతలను పరిశీలించాలని సూచించారు. సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు సాధ్యమైన ప్రాంతాలను సాంకేతికంగా పరిశీలించి, అనుకూల ప్రాంతాల్లోనే పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా డెయిరీ వచ్చే రెండు సంవత్సరాల్లో పూర్తిస్థాయి స్వయం సమృద్ధి సాధించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రతి బీఎంసీ వద్ద బ్రేక్ ఈవెన్ సాధించేందుకు రోజుకు ఎంత లీటర్ల పాలు సేకరించాల్సి ఉంటుందో అంచనా వేసి, ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. డెయిరీ స్థిరత్వం కోసం ఎంత మేర పాలు సేకరించాలి, సేకరించిన పాలను ఎక్కడ విక్రయించాలి అనే అంశాలపై పూర్తి స్థాయి కార్యాచరణ ప్రణాళికను వచ్చే మంగళవారం లోగా సమర్పించాలని ఆదేశించారు. గరిష్టంగా 10 రోజుల ఆపరేషనల్ వ్యయాన్ని పరిగణనలోకి తీసుకొని ఆర్థిక ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి 10 రోజులకు వ్యాపారం ద్వారా నిధులు అందే విధంగా ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్‌పై స్పష్టమైన ప్రణాళిక ఉండాలని తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణలో ఆదాయం, వ్యయం, పాల సేకరణ, మార్కెటింగ్, తదితర అంశాలపై సమగ్ర కార్యాచరణను పకడ్బందీగా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ అధికారులు చొరవతో పనిచేసి కేటాయించిన బడ్జెట్ సమయానికి విడుదలై, సక్రమంగా వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శ్రీరామ్, సిపిఓ శ్రీనివాస్, బిసి అభివృద్ధి అధికారి జి.జ్యోతి, ఇంచార్జ్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి ముజాహిద్, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి పురంధర్, పంచాయతీ రాజ్ ఈఈ మహేష్, విజయ డెయిరీ డిడి కె.రవి కుమార్, డిఆర్డిఓ ఏపిడి జయశ్రీ, వ్యవసాయ శాఖ ఏడిఏ ఎస్. విజయ్ చంద్ర, ఏపిఎంలు, ఎంపీడీఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులను గౌరవించాలి

**బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఇండియా యూనివర్సల్ అడిషనల్ డిప్యూటీ డైరెక్టర్ డి రాంబాబు.**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల కేంద్రంలోని క్రైస్ట్ చర్చి ఆధ్వర్యంలో వేసవి కాలంలో .. విబిఎస్ బైబిల్ తరగతులు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రదర్ డి రాంబాబు గారు హాజరై వారు మాట్లాడుతూ.. పిల్లలు తల్లిదండ్రులు పట్ల గౌరవంగా ఉండాలని తెలియజేస్తూ.. చిన్ననాటి నుంచి తల్లిదండ్రులు మనకి ఎంతో ప్రేమతో,బాధ్యతతో, మనల్ని పెంచారని మనం తల్లిదండ్రులకి కృతజ్ఞతలు తెలపాలని, వారిని మంచిగా చూసుకోవాలని వృద్ధాప్యంలో వారికి తోడుగా ఉండాలని పిల్లలకు తెలియజేశారు. జీవితంలో.. తల్లిదండ్రులు స్నేహితులు, ప్రాముఖ్యంగా జీవితంలో ఉంటారని తల్లిదండ్రులని స్నేహితులని మనకిచ్చిన దేవునికి ఎల్లప్పుడూ కృతజ్ఞతలు తెలియజేయాలని వివరించారు . అనంతరం పిల్లలకి ఆరోగ్యకరమైన ఆహారం అందించి,పాటలు,ఆటలు నేర్పించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో... పాస్టర్స్ బ్రదర్ వేముల ఆకాష్, జంగాల ప్రకాష్, సంఘ పెద్దలు వేముల శ్రీనివాసరావు,బ్రదర్ బోట రత్నాకర్, సండే స్కూల్ టీచర్ అనిత సంఘ సభ్యులు గుండెపోగు నరేష్, వేర్పుల అనిల్ కుమార్, గంటెల కిరణ్, వేముల సతీష్,వేముల కిషోర్, తలారి గోపి, తుడుం అరుణ,వేముల సుగుణ,పద్మ, జంగాల నిర్మల, యవనస్తులు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల మున్సిపాలిటీ పిల్లిగుండ్ల కాలనీలో బస్తీ దవఖాన ఏర్పాటు చేయాలి...



**సి కె న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి బోయ కిష్టన్న.** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల మున్సిపాలిటీ 7వ వార్డు పరిధిలో ఉన్న పిల్లిగుండ్ల కాలనీ ప్రజలు తమ ప్రాంతంలో వెంటనే బస్తీ దవఖాన ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగాన్ని కోరుతున్నారు. కాలనీలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రాథమిక వైద్య సదుపాయాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

చిన్న చిన్న అనారోగ్య సమస్యలకే పట్టణంలోని దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, మహిళలు, చిన్నారులు అత్యవసర పరిస్థితుల్లో సరైన సమయంలో వైద్య సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాత్రి వేళల్లో అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు మరింత కష్టాలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.

పిల్లిగుండ్ల కాలనీలో శాశ్వత బస్తీ దవఖాన ఏర్పాటు చేస్తే వేలాది మంది పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఉచిత ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని కాలనీ వాసులు అభిప్రాయపడుతున్నారు. సాధారణ వైద్య పరీక్షలు, రక్తపోటు, మధుమేహ పరీక్షలు, గర్భిణీల ఆరోగ్య సేవలు, చిన్నారుల టీకాలు వంటి సేవలు స్థానికంగానే అందే అవకాశం ఉంటుందని తెలిపారు.

కాబట్టి ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ తుమ్మల జయలక్ష్మి, వార్డ్ కౌన్సిలర్ జగదీష్, ని

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే స్పందించి పిల్లిగుండ్ల కాలనీలో బస్తీ దవఖాన మంజూరు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అలాగే ఈ సమస్యను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు గొల్ల మధు ,ఎం. రమేష్, తెలుగు సాయి బాబా, పెదరాయుడు, అశోక్ గోపాల్, సద్దల గోపాల్, ఎం. ప్రభాకర్, వార్డు ప్రజలు, తదితరులు కోరుతున్నారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమావాస్య అన్నప్రసాద



**మే 16 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట పట్టణ కేంద్రంలో చేగుంటలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శనివారం అమావాస్యను పురస్కరించుకుని నిరుపేదలకు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాంప్రదాయం ప్రకారం అమావాస్య రోజున అన్నదానం చేయడం వల్ల పూర్వీకులకు గౌరవం దక్కుతుందని, ఆధ్యాత్మిక పుణ్యఫలం లభిస్తుందనే నమ్మకంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మాశెట్టి నాగభూషణం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.? శనివారం మధ్యాహ్నం 1:00 గంటల నుండి ప్రారంభమైన ఈ అన్నప్రసాద వితరణలో చేగుంట గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులందరికీ ఆలయ ప్రాంగణంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. 'అన్నదానం మహోదానం' అనే భావనతో సాగిన ఈ సేవలో చేగుంట తహసీల్దార్ శివ ప్రసాద్, కన్యాకాపరమేశ్వరి ఆలయ అధ్యక్షులు తోడుపునూరి నగేష్, కార్యదర్శి అయిత రఘు రాములు, మెదక్ జిల్లా ఆర్య వైశ్య మహా సభ అయిత పరంజ్యోతి, టి ఆర్ ముత్యాల గౌడ్, బాలేశం సేటు, చేగుంట ఉపసర్పంచ్ మొహమ్మద్ రఫీ, చేగుంట మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, మన్నెవారి జలల్పూర్ శ్రీ శ్రీ శ్రీ మహాకాళి దేవస్థానం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కావేరి సత్యనారాయణ, అధ్యక్షులు ఎస్ రామారావు, ఏ లక్ష్మణ్ , ఉపాధ్యక్షులు రాజేశ్వర్, దేవరాజ్ గోశాల మెయింటెనెన్స్, మ్యాకల శ్రీనివాస్,భక్తులు ప్రముఖులు, యువకులు భక్తులు పాల్గొన్నారు,

## ఇల్లందు సబ్ జైలు ను సందర్శించిన
# జడ్జి స్వరూప కాటం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 16,** ఇల్లందు సబ్ జైల్ ను ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి స్వరూప కాటం సందర్శించి ఖైదీల వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఖైదీలు సత్ప్రవర్తన తో మెలగాలని సూచనలు చేశారు, మెనూ ప్రకారం సదుపాయాలు అందుతున్నాయో లేవో ఖైదీలను అడిగి తెలుసుకున్నారు, అనంతరం సబ్ జైల్ పరిసరాలను పరిశీలించినారు, పలు రికార్డులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్జి గారితో పాటు సబ్ జైల్ లీగల్ ఎయిడ్ న్యాయవాది కీర్తి కార్తిక్, సబ్ జైల్ సూపర్డెంట్ చంద్రశేఖర్, జైలు సిబ్బంది, సాంబ, శాంతి స్వరూప్, భాస్కర్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిఖా వేడుకలు హాజరైన ఎమ్మెల్యే..



**సికే న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి బోయ కిష్టన్న.** గద్వాల జిల్లా కేంద్రంలో కుంట వీధి మసీదు నందు లో వివాహం (నిఖా) వేడుకలు పాల్గొని నూతన దంపతులను ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆశీర్వదించి హార్దిక శుభాకాంక్షలు తెలపడం జరిగినది.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్, కౌన్సిలర్ బాబర్, మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు మోబిన్, ఫయాజ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలపై ఉపాధి హామీ కూలీల నిరసన.

**సి కే న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు మే 16.** మండలంలోని గోపరాజు పల్లి గ్రామంలో ఉపాధి హామీ పనిచేస్తున్న పని ప్రదేశంలో వలిగొండ సిపిఐ మండల పార్టీ కార్యదర్శి సలిగంజి వీరస్వామి సందర్శించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డీజిల్ పెట్రోల్ పై ధరలు పెంచడం వలన దేశవ్యాప్తంగా ప్రజలపై పెనుబారం పడ్డది అని అన్నారు నిత్యవసర వస్తువుల ధరలు, పాలు కూరగాయలు రవాణా చేసే వాహనాలు పై పెరిగిన ధరల ప్రభావం పడ్డదని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎన్నికల సందర్భంగా దేశం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుందని చెప్తూ ఎన్నికల అయిపోయిన తర్వాత నిత్యవసర వస్తువుల పైన ధరలు పెంచడం సిగ్గు చేటు అని అన్నారు వెంటనే పెంచిన ధరలను తగ్గించకుంటే పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో దొండ నరసయ్య, పాలకూరల యాదయ్య, చిల్లర శంకరయ్య, పాలకూరల పద్మ, వెంకటమ్మ, బాలమ్మ, ఏనుగుల ఎల్లమ్మ, వల్లమల్ల యశోద, కీసర్ల అనిత, దొండ మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఆధ్వర్యంలో కేకే కమిటీ జీవో విడుదల పట్ల హర్షం

**శ్రీమతి సోనియా గాంధీ , సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం**



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఆధ్వర్యంలో కేకే కమిటీ జీవో విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం జీ.వో ఆర్డి నంబర్ 679 ను జారీ చేసినందుకు, ఖమ్మం అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ కి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె.వి కృష్ణారావు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న ఉద్యమకారుల చిరకాల కోరిక నెరవేరుతున్న సందర్భంగా ఉద్యమకారులంతా చాలా ఆనందంతో ఉన్నారు గాని, కమిటీ యొక్క విధి విధానాలను స్పష్టంగా తెలియజేయాలని కాలయాపన చేయకుండా శ్రీకృష్ణ కమిటీ లాగా ఊరూ,ఊరూ వాడ,వాడ తిరిగి ఉద్యమకారులను, నాయకులను నేరుగా కలిసి గుర్తింపు కార్డులను జారీ చేసి తుది నివేదికను తయారుచేసి తక్కువ టైంలో ప్రభుత్వానికి అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , గుంతేటి వీరభద్రం,పగడాల నరేందర్,బచ్చల పద్మాచారి,షేక్ అబ్బాస్,బత్తిన మధుగౌడ్, లింగనబోయిన సతీష్,కూరపాటి సుశీల , రవిచంద్ర చౌహాన్, బాలిన భాస్కర్ రెడ్డి,దరిపల్లి వీరబాబు,మోత్కురి వేంకటేశ్వరా చారి,భుక్య శ్రీనివాస్ నాయక్,దొడ్డ శ్రీనివాస్ రెడ్డి,కోడిరెక్క ఉమాశంకర్,గాజుల రవి కుమార్,ఆసిఫ్,బురాన్,కోటేశ్ యాదవ్,రెడ్డబోయిన వరలక్ష్మి ,గ్లోరి,కమలమ్మ ధనలక్ష్మి ,స్వరూప,కోసూరి వీరబాబు ,పగడాల నాగరాజు, పగడాల శీను ,గాలి రాము, ఇనుప శీను ,లంజేపల్లి బాబు ,నార్పొంగు వెంకట్ ,పరికపెల్లి ఎల్లయ్య ,ఎస్ కే యాకూబ్, సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ +. చంద్రయ్య మృతి కి..ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి సంతాపం.

**సీ కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 16.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం.

హైకోర్టు మాజీ న్యాయమూర్తి.. తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (ఎ=జ) తొలి చైర్మన్ డాక్టర్ జస్టిస్ గుండ చంద్రయ్య మృతి కీ ఆల్ ఇండియా లాయర్స్ నయూనియన్ ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి సంతాపం తెలిపారు న్యాయమూర్తిగా అనేక న్యాయ సేవలు అందించారని ప్రజలకు ఉపయోగపడే ముఖ్యమైన తీర్పులు ఇవ్వడం జరిగింది ఆయన అన్నారు.

ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతూ హైదరాబాద్లో కన్నుమూశారు.

ఆయన మృతికి పలువురు న్యాయమూర్తులు, ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు..

రేపు ఉదయం మహాప్రస్థానం లో అంత్యక్రియలు జరుగుతాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఐ లు జిల్లా అధ్యక్షుడు బోల్లెపల్లి కుమార్, ఉపాధ్యక్షులు తడక మోహన్, పాల్వంచ జగతయ్య, ఎండి నిహాల్, సహాయ కార్యదర్శులు శ్రీహరి, సీసా శ్రీనివాస్,బొడ్డు కిషన్, పిడుగు ఐలయ్య, జిట్టా భాస్కర్ రెడ్డి, ఎండి హమీద్ తదితరులు పాల్గొన్నారు...



# మే 18న నిర్వహించే మాక్ ఎక్సర్సైజ్‌కు పటిష్ట ప్రణాళిక.... అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



- **విపత్తుల నిర్వహణ పట్ల మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించాలి**
- **వరద ప్రమాదాల నియంత్రణపై జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనల మేరకు నిర్వహించనున్న మాక్ ఎక్సర్సైజ్ పై సమీక్షించిన అదనపు కలెక్టర్**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం,** మే 18న ఉదయం 8 గంటల నుండి నిర్వహించనున్న మాక్ ఎక్సర్సైజ్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు పటిష్ట ప్రణాళిక సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వరద ప్రమాదాలు సంభవించినప్పుడు స్పందించాల్సిన తీరుపై జిల్లాలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించాలని, దీనికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్ల పై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షించి పలు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ విపత్తులనిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మున్నేరు వరదలు లేదా ఇతర భారీ వరదలు సంభవించినప్పుడు అధికార యంత్రాంగం స్పందించాల్సిన తీరు పై మాక్ ఎక్సర్సైజ్ మే 18న నిర్వహణకు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. జిల్లాలోని నీటి వనరులపై నిరంతరం నిఘా, భారీ వరదల సమయంలో నీటి విడుదల కోసం ఎగువ, దిగువ ప్రాంతాలతో సమన్వయం, విపత్తుల సమయంలో వెంటనే ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్, ఆపద మిత్ర వంటి విపత్తు స్పందన బృందాలకు సమాచారం చేరేలా వ్యవస్థ సిద్ధంగా ఉండాలని తెలిపారు. సహాయక శిబిరాలు, ప్రజల తరలింపు, అత్యవసర వైద్య సేవలు, అగ్నిమాపక చర్యలు, కమ్యూనికేషన్ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్ఐ లు ఏ.విశ్వతేజ, పి.వెంకటేష్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ని కలిసిన విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు..



**సీకే న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి బోయ కిష్టన్న.** జోగులాంబ గద్వాల జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కురుమన్న, సురేష్ నాయక్ లు గద్వాల శాసనసభ్యులు శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు... శనివారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా పూలమాలతో సత్కరించారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జిల్లా కార్పొరేషన్ అధికారిణి నూషిత ని కలిసి సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జమ్మిచేడు ప్రవీణ్, రంజిత్ కుమార్, మహేష్, నర్సింహులు, ప్రవీణ్, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే మన లక్ష్యం : ఖమ్మం నగర మాజీ అధ్యక్షుడు పగడాల నాగరాజు



**సికే న్యూస్ ప్రతినిధి** ఖమ్మం తెలంగాణ భవన్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ , మాజీ మంత్రి మరియు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామ రావు ఆదేశాల మేరకు ఖమ్మం ఉమ్మడి జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఇన్‌చార్జిగా విచ్చేసిన తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఖమ్మం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపుమేరకు తెలంగాణ భవన్‌లో ఖమ్మం టూ టౌన్ క్లస్టర్‌కు సంబంధించి ఇన్‌చార్జిలుగా నియమించబడిన ఖమ్మం నగర మాజీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ డిప్యూటీ మేయర్ భక్తుల మురళి, నాయకుడు శీలంశెట్టి వీరభద్రం, తాజుద్దీన్, మంత్రి పీఏ కిరణ్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు మరియు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పార్టీ సూచనల మేరకు డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి బూత్‌కు ఆండ్రాయిడ్ ఫోన్లు కలిగిన ఇద్దరు చొప్పున క్రియాశీలక నాయకులను నియమించి వారి వివరాలను పార్టీకి అందజేయాలని సూచించారు. ఈ నెల 20 లేదా 21 తేదీల్లో ఖమ్మం నియోజకవర్గంలోని 355 బూత్‌లకు సంబంధించి బూత్‌కు ఇద్దరు చొప్పున సుమారు 725 మంది కార్యకర్తలతో జిల్లా పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి సభ్యత్వ నమోదు కార్యక్రమంపై దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు.

ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో టిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, ఇంటింటికి తిరిగి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రజలు స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వం తీసుకునేందుకు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బుర్రి వెంకట్, మచ్చ నరేందర్, బుర్రి వినయ్, ఊటుకూరు రవికాంత్, నాయకులు మన్నె వెంకటరమణ, లింగనబోయిన సతీష్, పాల నాగేశ్వరావు, మల్లికార్జున్, దొడ్డా శ్రీను, సూత్రాల శ్రీను, చంద్రకాని శ్రీను, ప్రభు చక్రవర్తి, చిన్నబోయిన ఉదయ్ కుమార్, అఫ్జల్ పాషా, సైదా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి రద్దు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈనెల 18న రద్దు చేస్తున్నట్లు జిల్లా...




**సి కె న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి బోయ కిష్టన్న.**
జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దిశా కమిటీ సమావేశము మరియు భారీ వరదలు, విపత్కర సంఘటనలు సంభవించే సమయంలో సంబంధిత శాఖల అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై ఈనెల 18న జిల్లాలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం మొత్తం అక్కడే ఉంటున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు. ఈనెల 25న యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలియజేసినారు.

## గంజాయి సేవిస్తూ పట్టుబడిన నలుగురు యువకులను రిహాబిలేటేషన్ సెంటర్ కు తరలించిన భద్రాచలం పోలీసులు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 16,**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో భద్రాచలం పట్టణంలో గంజాయి అక్రమ రవాణా,గంజాయి సరఫరా చేసే వ్యక్తులపై,సేవించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని భద్రాచలం ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం భద్రాచలం పట్టణంలో గంజాయి టెస్టింగ్ కిట్స్ ద్వారా చేపట్టిన తనిఖీలలో నలుగురు యువకులకు పాజిటివ్ రాగా,వారికి కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భద్రాచలం పట్టణంలో గల దక్షత సొసైటీ జిల్లా మత్తు పదార్థాల వ్యసన పునరావాస కేంద్రానికి తరలించడం జరిగిందని సీఐ తెలిపారు.ఇకపై భద్రాచలం పట్టణంలో విస్తృతంగా మత్తుపదార్థాలు సేవించే వారిపై గంజాయి కిట్స్ ద్వారా తనిఖీలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు.ఎవరైనా గంజాయిని రవాణా చేస్తున్నట్లు గానీ, సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కూడా వెల్లడించారు. మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.

## విద్యాభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన విద్యా వారోత్సవాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖకు పెద్దపీట వేస్తూ చారిత్రాత్మక నిర్ణయాలతో విద్యా రంగాన్ని బలోపేతం చేస్తోంది.
ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి రామారావు అధ్యక్షత వహించగా, తహశీల్దార్ బాబ్జీ ప్రసాద్, మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తూ ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నదని తెలిపారు. ఒకప్పుడు ఉన్నత వర్గాల ప్రజలకు మాత్రమే అందుబాటులో ఉన్న కార్పొరేట్ విద్యను, ఇప్పుడు పేద ప్రజల పిల్లలకు కూడా ప్రభుత్వ పాఠశాలల ద్వారానే నాణ్యమైన విద్యగా అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం, ఉచిత యూనిఫాంలు, ఉచిత పాఠ్యపుస్తకాలు అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బాటలు వేస్తోందని పేర్కొన్నారు. అదేవిధంగా రానున్న విద్యా సంవత్సరంనుంచి విద్యార్థులకు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని కూడా అమలు చేయనున్నట్లు వెల్లడించారు.
పేద పిల్లల విద్యాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయాలు తెలంగాణలో విద్యా రంగానికి కొత్త దిశానిర్దేశం చేస్తున్నాయని సభలో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో చింతకాని ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎస్సై వీరేంద్ర, చింతకాని సర్పంచ్ కిలార్ మనోహర్, నాగులవంచ హెచ్ఎం కనపర్తి వెంకటేశ్వర్లు, కొదుమూరు హెచ్ఎం వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల సర్పంచులు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.మండల జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులను ఘనంగా సన్మానించి, మెమెంటోలు అందజేశారు. విద్యార్థుల కృషిని అభినందిస్తూ వారి భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.

# ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం...

- తరుగు పేరుతో రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు...
- కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు
- 167 కొనుగోలు కేంద్రాలకు ప్రత్యేక అధికారుల నియామకం - జిల్లా కలెక్టర్ అంకిత్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మే 16,**రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. జిల్లాలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన 167 కొనుగోలు కేంద్రాలకు 167 మంది ప్రత్యేక అధికారులను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొనే సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి జాప్యం చోటుచేసుకోకుండా ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నారని వెల్లడించారు.
ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారిస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు, హమాలీలు, రవాణా సదుపాయాలు తదితర అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. రైతులు తీసుకువచ్చే ధాన్యం, మొక్కజొన్నను వేగవంతంగా కొనుగోలు చేసి వెంటనే నిల్వ కేంద్రాలకు తరలించే విధంగా సమన్వయ చర్యలు చేపట్టామని తెలిపారు.
జిల్లాలో మొత్తం 94,198 ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరగగా, సుమారు 2,44,915 మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా వేయబడిందని కలెక్టర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2,400 చొప్పున రైతులకు అందిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాకు సంబంధించి 94,822 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు 11 కొనుగోలు కేంద్రాల ద్వారా 32,546.350 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.
కొనుగోలు చేసిన మొక్కజొన్నలో 19,595.350 మెట్రిక్ టన్నులను ఇప్పటికే గోదాములకు తరలించామని, మిగిలిన 12,951 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కూడా త్వరితగతిన తరలించేందు కు చర్యలు చేపట్టామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వలు పేరుకుపోకుండా అవసరమైన రవాణా సౌకర్యాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. లారీల కొరత లేకుండా చర్యలు తీసుకుంటూ నిరంతర లోడింగ్ ప్రక్రియ కొనసాగిస్తున్నామని తెలిపారు.
ప్రస్తుతం జిల్లాలో గన్నీ సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా 6,50,927 గన్నీ బ్యాగులు సిద్ధంగా ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. మొక్కజొన్న నిల్వ కోసం జిల్లాలోని కొదాడ, బాదలాపురం, మత్తంపల్లి, కుక్కడాం, కరేపల్లి, యెల్లందు, కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి తదితర ప్రాంతాల్లోని శాస్త్రీయ గోదాములను గుర్తించినట్లు తెలిపారు. మొత్తం 41,814 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్న గోదాముల్లో ప్రస్తుతం 19,622 మెట్రిక్ టన్నుల స్థలం వినియోగంలో ఉండగా, ఇంకా 22,192 మెట్రిక్ టన్నుల ఖాళీ నిల్వ స్థలం అందుబాటులో ఉందన్నారు.
ధాన్యం తేమ శాతం, తరుగు తదితర అంశాల పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ముఖ్యంగా రైస్ మిల్లర్లు తరుగు పేరుతో అనవసర కోతలు విధించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణలో ఎటువంటి రాజీ ఉండదని తెలిపారు.
ఈ ఏడాది జిల్లాలో అధిక స్థాయిలో ధాన్యం దిగుబడి నమోదవుతున్న నేపథ్యంలో నిల్వల కోసం ప్రత్యామ్నాయ స్థలాలను కూడా ప్రత్యేకంగా గుర్తించి సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అందుబాటులో ఉన్న ఫంక్షన్ హాళ్లు, గోదాములు, పాఠశాల భవనాలను తాత్కాలిక నిల్వ కేంద్రాలుగా వినియోగిస్తూ లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు .
రైతులు ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే సంబంధిత ప్రత్యేక అధికారులకు లేదా జిల్లా అధికారులకు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ఆరుగాలంశ్రమించి పండించిన రైతుల పంటను ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు.

## ఐజ పాత బస్టాండ్ లోచలివేంద్ర కేంద్రంలో మజ్జిగ మాజీ ఎమ్మెల్యే...




**సీకే న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి బోయ కిష్టన్న.** ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎ సంపత్ కుమారు ఆదేశాల మేరకు చెరుకు రసం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సింగిల్ విండో చైర్మన్ పోతులమధుసూదన్ రెడ్డి
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఎస్ మద్దిలేటి సులోచనమ్మ. చిన్ని కృష్ణ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాంబశివుడు, డాన్ వీరన్న, తదితరులు పాల్గొన్నారు

## S.I.R మ్యాపింగ్‌కు హెల్ప్ డెస్క్‌ల ఏర్పాటు చేయాలి : మొహీద్ పటేల్ .



**మే (16) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి** నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో ప్రీ ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ కోసం హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని ఎంఐఎం నారాయణఖేడ్ అధ్యక్షులు, న్యాయవాది మొహీద్ పటేల్ శుక్రవారం సబ్ కలెక్టర్ ఐఏఎస్ ఎన్. ఉమా హారతి గారిని కోరారు. ప్రతి ఓటరుకు అవగాహన కల్పించి మ్యాపింగ్ పూర్తి చేసుకునేలా సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సబ్ కలెక్టర్ త్వరలో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామివారి దివ్య కటాక్షంతో తుమ్మలమ్మ చెరువు ప్రాంగణం భక్తిజన సంద్రమైంది



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** 16-05-2026 న తుమ్మలమ్మ చెరువు వద్ద వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం అనంతరం నిర్వహిస్తున్న 16 రోజుల పండుగ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవాదాయ శాఖ ఎండోమెంట్ జూనియర్ అసిస్టెంట్ శ్రీ తోటకూరి వెంకటేశ్వరరావు చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి ఆలయ కార్యదర్శి తోటకూరి అప్పారావు గారు, చింతకాని గ్రామ మాజీ సర్పంచ్ బండి సాదేశ్వరరావు మల్లెల వెంకటేశ్వరరావు లగడపాటి జోగారావు బొర్రా ప్రసాద్ , తన్నీరు శ్రీనివాసరావు , నామవారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్.కె కాసిం గడ్డం కోటేశ్వరరావు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.
ఈ పవిత్ర ఉత్సవం గ్రామ ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతూ, భక్తి భావాన్ని మరింత పెంపొందిస్తోంది. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతులు కలగాలని కోరుకుంటూ...

## చిన్న మండవ జిల్లా జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రాంబాబు ని ఘనంగా సన్మానించిన అధికారులు.




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**విద్యాభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.
చింతకాని మండల కేంద్రంలో
ని రైతు వేదికలో నిర్వహించిన విద్యా వారోత్సవాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖకు పెద్దపీట వేస్తూ చారిత్రాత్మక నిర్ణయాలతో విద్యా రంగాన్ని బలోపేతం చేస్తోంది.
ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి రామారావు ఆధ్వర్యంలో. చిన్న మండవ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రాంబాబును ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో చిన్న మండవ గ్రామ సర్పంచ్ పర్స రామచంద్రరావు మండల విద్యాశాఖ అధికారి రామారావు. మండల స్కూల్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు

## చేగుంట మండల్ రైస్ మిల్లులను, తనిఖీ చేసిన ఆర్డిఓ జయచంద్రారెడ్డి



**మే 16 (సీ కే న్యూస్) చేగుంట** :చేగుంట మండలం కేంద్రంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలోనీ తిరుమల రైస్ మిల్, బోనాల భారతి రైస్ మిల్లుల నూ కస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగింది, అనంతరం రైస్ మిల్ యజ మానులతో ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, వడ్ల కొనుగోలు పై, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలి, ధాన్యం వేగంగా సేకరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి, చేగుంట ఎమ్మార్వో శివ ప్రసాద్, ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, ఆర్ఐ భారత్ రెడ్డి, ఎంపీడీవో ఎంపిఓ విజయ పాల్ రెడ్డి, రైస్ మిల్ యజమానులు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు,

# పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

ఆటోకు తాడుకట్టి ఆటో డ్రైవర్లు, సీఐటీయూ వినూత్న నిరసన




**అచ్యుతాపురం, సి.కె న్యూస్, మే 16:** పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ ధరల పెంపును వెంటనే వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ నాయకులు, కార్మికులు డిమాండ్ చేశారు. అచ్యుతాపురంలో శనివారం ఆటోకు తాడుకట్టి లాగుతూ వినూత్న నిరసన ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.
ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్. రాము, మండల కన్వీనర్ కూండ్రపు సోమునాయుడు మాట్లాడుతూ.. ఎన్నికల ఫలితాలు వచ్చిన కొద్ది రోజులకే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి ప్రజలపై అదనపు భారం మోపిందని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇస్తూనే సామాన్య ప్రజలపై ధరల భారం వేయడం అన్యాయమన్నారు.
ఇప్పటికే వంటగ్యాస్, వాణిజ్య సిలిండర్ల ధరల పెరుగుదలతో చిన్న వ్యాపారులు, హోటళ్లు, డాబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఇంధన ధరల పెంపుతో ఆటో కార్మికుల జీవనం మరింత కష్టాల్లో పడిందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవనం భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజావ్యతిరేక విధానాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలంతా ఐక్యంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాకి అప్పలరాజు, బొండాడ ఆనంద్, రంగాల సన్యాసిరావు, శంకర్, నూకరాజు, డి. త్రినాథ్, శ్రీకాంత్, కె. రాజు, ఎస్. రమణ, నాయుడు, ఎస్. శివ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం

గ్రామాల్లో అవగాహన ర్యాలీ




**కవిటి సి.కె న్యూస్, మే16:** మండలంలో బెలగాం పిహెచ్ సి వైద్యాధికారి పి.రాకేష్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ డెంగ్యూ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా గ్రామంలో వైద్య సిబ్బంది ర్యాలీ చేసి ప్రజలకు డెంగ్యూ జ్వరం లక్షణాలు గురించి మరియు నివారణ చర్యల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పి.రాకేష్, సూపర్వైజర్ కళావతి, ల్యాబ్ టెక్నీషియన్ బెందాళం. శివప్రసాద్, వెంకటమ్మ, పండి. రంజిత్ కుమార్ మరియు ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.


# గణిత మాయాజాలం

గణిత అవధాని మడ్డు. తిరుపతి రావు వినూత్న గణిత కథనం




**కంచిలి సి.కె న్యూస్, ):** గణితం అనగానే కఠినమైన సూత్రాలు, లెక్కలతో మాత్రమే సంబంధమని భావించేవారికి, కంచిలి మండలం బూరగాం గ్రామానికి చెందిన గణిత అవధాని, ఉపాధ్యాయుడు మడ్డు. తిరుపతి రావు వినూత్న కథనంద్వారా ఆసక్తికర సందేశాన్ని అందించారు. "కొత్త అల్లుడుముందుచూపు" పేరుతో రూపొందించిన గణితానందనం కథ ప్రస్తుతం విద్యార్థులు, ఉపాధ్యాయులు, గణితాభిమానులనుఆకట్టుకుంటోంది. భావనపాడు గ్రామానికి చెందిన రాముడు--ద్రౌపది దంపతుల కుమార్తె గాయిత్రికి ఇటీవల కోటబొమ్మాళి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు "ఏడు కొండలు"తో వివాహం జరిగినట్లు కథను రూపకల్పన చేశారు. దసరా పండుగ సందర్భంగా అల్లుడిని ఇంటికి ఆహ్వానించగా అక్టోబర్ 1 నుంచి 31వ తేదీ వరకు ఏ రోజు వచ్చినా, ఆ తేదీ సంఖ్యకు సమానంగా అన్నిగ్రాముల బంగారం ఇవ్వాలి అని అల్లుడు కోరినట్లుగాకథసాగుతుంది. దీనితో ఆందోళన చెందిన అత్తమామలు మొదట1 గ్రాము నుంచి 31గ్రాముల వరకు మొత్తం 31బంగారు బిళ్ళలు తయారుచేయాలని భావిస్తారు. అయితే బంగారు వ్యాపారి తన గణిత ప్రతిభతో కేవలం ఐదు బిళ్ళలతోనే సమస్యకు పరిష్కారం చూపిస్తాడు. ఆ ఐదు బిళ్ళల బరువులు వరుసగా 1, 2, 4, 8,16 గ్రాములుగా ఉంటాయి. ఈ బిళ్ళలను అవసరానికి అనుగుణంగా కలిపి 1నుంచి 31వరకు ఏసంఖ్యనైనా రూపొందించవచ్చని వివరించారు. ఉదాహరణకు 7 గ్రాములు ఇవ్వాలంటే 1o2o4 గ్రాముల బిళ్ళలు,15 గ్రాములకు 1o2o4o8 గ్రాముల బిళ్ళలు, 31 గ్రాములకు ఐదు బిళ్ళలన్నింటినీ కలిపి ఇవ్వవచ్చని తెలిపారు.
సాధారణ కుటుంబ కథనం ద్వారా ద్విమాన సంఖ్యా విధానం (బైనరీ సిస్టమ్) ప్రాముఖ్యతను ఎంతో సరళంగా వివరిస్తూ రూపొందించిన ఈ గణిత కథనంవిద్యార్థుల్లో ఆలోచనా శక్తిని పెంపొందించడమే కాకుండా, గణితంపై ఆసక్తిని కలిగిస్తోందని పలువురు ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు.
గ్రామీణ నేపథ్యాన్ని ఆధారంగా చేసుకొని గణితాన్నిజీవితానుభవాలతో మేళవించి అందించిన ఈ వినూత్న ప్రయత్నం ప్రస్తుతం ప్రత్యేక ఆకర్షణగానిలుస్తోంది.

# పరీక్షల్లో ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు మెమంటోలు, ప్రశంసా పత్రాలు అందజేసిన మండల అధికారులు..




**సి.కె న్యూస్, చింతకాని ప్రతినిధి** విద్యారంగ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ప్రతిభతో అద్భుత విజయాలు సాధిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. చిన్నమండవ జిల్లాపరిషత్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థినులు ఈర్ల జాహ్నవి మరియు గంగదారి ఆశని ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, ఒకరు ప్రథమ స్థానం మరియు మరొకరు ద్వితీయ స్థానం సాధించడం పాఠశాలకే కాకుండా మొత్తం మండలానికి గర్వకారణంగా మారింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఘనంగా అభినందన కార్యక్రమం నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు మెమెంటోలు మరియు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు మండల విద్యాశాఖ అధికారి రామారావు మండల తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ మత్కేపల్లి మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్‌మాస్టర్ లు చింతకాని ఎస్ఐ వీరేందర్ పాల్గొని విద్యార్థినుల కృషిని ప్రశంసించారు. అలాగే విద్యార్థినుల తల్లిదండ్రులు హాజరై తమ పిల్లల విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల విజయం వెనుక వారి పట్టుదల, ఉపాధ్యాయుల శ్రమ, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో కీలకమని సభలో పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సరైన దిశలో కృషి చేస్తే ఎలాంటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించగలరని ఈ విజయాలు మరోసారి నిరూపించాయని తెలిపారు.
భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో ముందుకు సాగి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, మరెందరో విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షిస్తూ అందరూ విద్యార్థినులను హృదయపూర్వకంగా అభినందించారు.

## పరీక్షల్లో ప్రతిభను కనబర్చిన విద్యార్థికి మెమంటోలు, ప్రశంసా పత్రాలు అందజేసిన మండల అధికారులు..




**సి.కె న్యూస్, చింతకాని ప్రతినిధి** విద్యారంగ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ప్రతిభతో అద్భుత విజయాలు సాధిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. నామవరం జిల్లాపరిషత్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థి పర్సగాని అమృతరాజ్ ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, సాధించడం పాఠశాలకే కాకుండా మొత్తం మండలానికి గర్వకారణంగా మారింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఘనంగా అభినందన కార్యక్రమం నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు మెమెంటోలు మరియు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు మండల విద్యాశాఖ అధికారి రామారావు మండల తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ మత్కేపల్లి మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్‌మాస్టర్ లుచింతకాని ఎస్ఐ వీరేందర్ పాల్గొని విద్యార్థినుల కృషిని ప్రశంసించారు. అలాగే విద్యార్థినుల తల్లిదండ్రులు హాజరై తమ పిల్లల విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల విజయం వెనుక వారి పట్టుదల, ఉపాధ్యాయుల శ్రమ, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో కీలకమని సభలో పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సరైన దిశలో కృషి చేస్తే ఎలాంటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించగలరని ఈ విజయాలు మరోసారి నిరూపించాయని తెలిపారు.
భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో ముందుకు సాగి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, మరెందరో విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షిస్తూ అందరూ విద్యార్థినులను హృదయపూర్వకంగా అభినందించారు.


# గంజాయి సేవిస్తూ పట్టుబడిన నలుగురు యువకులు




రిహబిలేటేషన్ సెంటర్కు తరలించిన పోలీసులు

**భద్రాద్రి కొత్తగూడెం సి.కె న్యూస్, మే 16 :** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో భద్రాచలం పట్టణంలో గంజాయి అక్రమ రవాణా, గంజాయి సరఫరా చేసే వ్యక్తులపై, సేవించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని భద్రాచలం ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు. అందులో భాగంగా శనివారం భద్రాచలం పట్టణంలో గంజాయి టెస్టింగ్ కిట్స్ ద్వారా చేపట్టిన తనిఖీలలో నలుగురు యువకులకు పాజిటివ్ రాగా, వారికి కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భద్రాచలం పట్టణంలో గల దక్షత సొసైటీ జిల్లా మత్తు పదార్థాల వ్యసన పునరావాస కేంద్రానికి తరలించడం జరిగిందని సీఐ తెలిపారు. ఇకపై భద్రాచలం పట్టణంలో విస్తృతంగా మత్తుపదార్థాలు సేవించే వారిపై గంజాయి కిట్స్ ద్వారా తనిఖీలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఎవరైనా గంజాయిని రవాణా చేస్తున్నట్లు గానీ, సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కూడా వెల్లడించారు. మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం




**యలమంచిలి సి.కె న్యూస్, మే : 16.** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం జరిగే కార్యక్రమంలో మే నెల థీమ్ అయినటువంటి ప్లాస్టిక్ రహిత ఆంధ్ర ప్రదేశ్ - అనే అంశంపై స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా శనివారం స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్, మండల తహసిల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బందితో స్థానిక మున్సిపల్ ఆఫీస్ నుంచి వెజిటబుల్ మార్కెట్ మీదుగా మెయిన్ రోడ్, భవనం వీధి ప్రాంతాలలో ప్లాస్టిక్ రహిత ఆంధ్ర ప్రదేశ్ అనే కార్యక్రమంపై అవగాహన ర్యాలీ, ప్లకార్డ్స్, స్లోగన్లతో నిర్వహించారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం అమలులో సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించి గుడ్డ సంచులను ఇతర ప్రత్యామ్నాయ వస్తువులను ఉపయోగించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ ని అమ్మినా, వినియోగించిన కూడా చట్టరీత్యా జరిమానాలు విధించబడతాయని తెలియజేశారు. అనంతరం మానవహారంగా ఏర్పడి అక్కడి స్థానిక వర్తకులు, ప్రజలు మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బందిచే కమిషనర్ స్వచ్ఛత ప్రతిజ్ఞను చేయించడం జరిగిందని అన్నారు. అనంతరం 13 సచివాలయాల పరిధిలో ఉన్న వార్డులలో పై పేర్కొన్న అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ బి జె ఎస్ ప్రసాదరాజు, తాసిల్దార్ వరహాలు, మున్సిపల్ మేనేజర్ విజయకుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, మెప్మా సి ఎం ఎం పద్మావతి, మెప్మా సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్థానిక వర్తకులు, ప్రజలు పాల్గొన్నారు.


## సంపాదకీయం

# ...స్టాగ్ ఫ్లేషన్!?

ఆర్థిక శాస్త్ర పరిభాషలో అత్యంత భయంకరమైన పదాలలో 'స్టాగ్‌ఫ్లేషన్' ఒకటి. అంటే ఆర్థికవృద్ధి స్తంభించిపోవడం.. ద్రవ్యోల్బణం ఆకాశాన్నంటడం.. నిరుద్యోగం పెచ్చుపెరగడం.. ఈ మూడు పీడలు ఒకేసారి దేశంపై విరుచుకుపడే విపత్కర పరిస్థితి! సాధారణంగా ఆర్థిక మాంద్యం వచ్చినప్పుడు ధరలు తగ్గుతాయి. ధరలు పెరిగినప్పుడు ఆర్థిక వ్యవస్థ చురుగ్గా ఉంటుంది. కానీ ఈ రెండు చెడ్డ లక్షణాలు ఒకే సమయంలో రావడమే స్టాగ్‌ఫ్లేషన్ ప్రత్యేకత. 1970వ దశకంలో అరబ్-ఇజ్రాయెల్ యుద్ధం, చమురు సంక్షోభం తర్వాత పశ్చిమ దేశాలను దాదాపు దశాబ్దంపాటు పీడించిన ఈ రాక్షసి మళ్లీ నేడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తలుపు తడుతోంది. ఈ సంక్షోభానికి మూల కారణం -అమెరికా,ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం. ప్రపంచ చమురు రవాణాలో ఇరవై శాతం వాటా ఉన్న హోర్ముజ్ జలసంధి దాదాపు మూసుకుపోయింది. ఏప్రిల్ 7న బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 138 డాలర్లకు దూసుకెళ్లింది. ఏప్రిల్ నెల సగటు ధర 117 డాలర్లుగా నమోదైంది. బ్యాంక్ ఆఫ్ అమెరికా, గోల్డ్‌మన్ సాక్స్, డాయిష్ బ్యాంక్‌వంటి ప్రముఖ సంస్థలన్నీ "మితస్థాయి స్టాగ్‌ఫ్లేషన" హెచ్చరికలు జారీ చేస్తున్నాయి; కల్షి ట్రేడర్ల అంచనా ప్రకారం 2026 చివరినాటికి స్టాగ్‌ఫ్లేషన్ సంభావ్యత 40 శాతానికి పెరగనుంది. ఇప్పుడు ఫెడరల్ రిజర్వ్ ముందున్న సమస్య చిన్నదేం కాదు. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి వడ్డీ రేట్లు పెంచితే మాంద్యం ముదురుతుంది; ఆర్థిక వ్యవస్థను కాపాడడానికి రేట్లు తగ్గిస్తే ధరలు పెరుగుతాయి. అదృష్టవశాత్తు ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ చమురుపై 1970ల నాటి స్థాయిలో ఆధారపడడం లేదు. కానీ సహజవాయువు, ఎరువులపై ఆధారపడడం పెరిగింది. సో, ఇది చమురు షాక్ కాదు, సంపూర్ణ శక్తి షాక్!

ఇక ప్రపంచ తుఫాను నేపథ్యంలో భారత ఆర్థిక వ్యవస్థ పరిస్థితి విచిత్రస్థితిలో ఉంది. పైకి దృఢంగా కనిపిస్తూ, లోపల పగుళ్లు దేలుతోంది. మే 2026 నాటికి జీడీపీ వృద్ధి అంచనా 7.4 శాతం. ఏప్రిల్ నెల చిల్లర ద్రవ్యోల్బణం కేవలం 3.48 శాతం. ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ స్థానం భారత్‌దే. కానీ నిపుణులు దీన్ని "స్టాగ్‌ఫ్లేషన్ లైట" దశగా అభివర్ణిస్తున్నారు. అంటే.. సంక్షోభం కాదు, కానీ సంకటం! భారత్ తన చమురు అవసరాలలో 85 శాతం దిగుమతి చేసుకుంటోంది. వాటిలో ఎక్కువ భాగం హర్మూజ్ జలసంధి గుండానే ప్రయాణిస్తుంది. రూపాయి డాలర్‌తో రికార్డుస్థాయిలో 94.88కి దిగజారింది, ఏడాదిలో 10 శాతం విలువ కోల్పోయింది. ఐసీఆర్ఏ సంస్థ జీడీపీ వృద్ధి అంచనాను 7.1 శాతం నుండి 6.5 శాతానికి తగ్గించింది. ద్రవ్యోల్బణం 4 శాతం నుండి 4.5 శాతానికి పెరగొచ్చని పేర్కొంది. ఈ నేపథ్యంలో తక్షణ కర్తవ్యాలు అనేకం. మొదటిది -వ్యూహాత్మక చమురు నిల్వలను వేగంగా పెంచుకోవడం. రెండవది -రష్యా, వెనిజులా, బ్రెజిల్, గయానావంటి దేశాల నుండి దిగుమతుల వైవిధ్యీకరణ. మూడవది -సౌర, పవన, హరిత హైడ్రోజన్‌లపై దీర్ఘకాలిక పెట్టుబడులు. నాల్గవది -ద్రవ్యలోటును 4.5 శాతం పరిమితిలోనే ఉంచుతూ, పేదలకు లక్షిత సబ్సిడీలు అందించడం. ఐదవది -రూపాయి విలువ స్థిరీకరణకు ఆర్బీఐ విదేశీ మారక నిల్వలను చతురంగా వినియోగించడం. ఆరవది -వ్యవసాయ ఉత్పాదకత పెంచడం, పప్పుధాన్యాలు, వంటనూనెల స్వయం సమృద్ధి -ఎందుకంటే భారత ద్రవ్యోల్బణంలో ఆహారం వాటా అతి పెద్దది. ఆర్బీఐకి ఇది అత్యంత సూక్ష్మ సమయం. వడ్డీ రేట్లను తొందరపడి తగ్గిస్తే ద్రవ్యోల్బణం పెచ్చు. ఎక్కువ కాలం బిగించి ఉంచితే వృద్ధికి విఘాతం. ప్రభుత్వం ఇప్పటికే ఇంధనంపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించి తాత్కాలిక ఉపశమనం కల్పించింది. -కానీ నిర్మాణాత్మక సంస్కరణలే శాశ్వత రక్షణ కవచం!

అన్నింటికీమించి, చమురు ధరలు ఎప్పుడు తగ్గుతాయన్న ప్రశ్నపై ప్రపంచ ఆర్థిక భవిష్యత్తు ఆధారపడి ఉంది. అమెరికా ఇంధన సమాచార సంస్థ తాజా అంచనాల ప్రకారం -బ్రెంట్ క్రూడ్ ధర మే-జూన్‌లలో సగటున బ్యారెల్‌కు 106 డాలర్లవద్ద ఉండి, నాలుగవ త్రైమాసికంలో 89డాలర్‌కి తగ్గి, 2027 సగటు 79డాలర్ వద్ద స్థిరపడవచ్చు. ఈ అంచనాలు హర్మూజ్ జలసంధి మే చివరిలో తిరిగి తెరుచుకుంటుందనే ఊహపై ఆధారపడ్డాయి. అయితే అంతర్జాతీయ ఇంధన సంస్థ హెచ్చరిక మరింత తీవ్రమైనది. యుద్ధం వచ్చేనెల ముగిసినా కూడా ప్రపంచ చమురు మార్కెట్ అక్టోబర్ 2026 వరకు తీవ్ర సరఫరా లోటు ఎదుర్కోవచ్చు. ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ హెచ్చరిక ఆందోళనకరం -బ్యారెల్‌కు 140 డాలర్ ధర రెండు నెలలు కొనసాగితే ప్రపంచ మాంద్యం ఖాయం. భారత దృక్కోణం నుంచి రెండు దృశ్యాలకూ సన్నద్ధం కావాలి. ఉన్నంతలో మంచి విషయమేంటంటే -ఏడాది చివరి నాటికి ధరలు 80-90డాలర్ శ్రేణికి దిగితే, మన ద్రవ్యోల్బణం ఆరుశాతం పరిమితి దాటదు. అదే సమయంలో -ధరలు 120-140 డాలర్ వద్ద స్థిరపడితే, మన దిగుమతి బిల్లు, ద్రవ్యలోటు, రూపాయి విలువ -అన్నీ తీవ్ర ప్రమాదంలో పడతాయి. చరిత్ర మనకు ఒక గుణపాఠం బోధిస్తోంది. 1973, 1979, 1990, 2008, 2022.. ప్రతి చమురు సంక్షోభం నుండి భారతదేశం పుంజుకొంది, ప్రతి సంక్షోభం తర్వాత మరింత స్వావలంబన దిశగా అడుగులేసింది. హరిత ఇంధనం, విద్యుత్ వాహనాలు, దేశీయ చమురు ఉత్పత్తి, ఇథనాల్ మిశ్రమం -ఈ నాలుగు పునాదులపై దృఢ నిర్ణయాలు తీసుకుంటే, రాబోయే దశాబ్దంలో మనం చమురు రాజకీయాలకు లొంగని శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా అవతరించగలం. వాస్తవానికి, నేటి సంక్షోభం ఒక శాపం కాదు, వరం! ప్రతి ఆర్థిక తుఫాను దేశ నిర్మాణంలో ఒక మలుపు. 1991 చెల్లింపుల సంక్షోభం మనకు ఆర్థిక సరళీకరణను బహుమతిగా ఇచ్చింది; 2008 ప్రపంచ మాంద్యం మనకు బ్యాంకింగ్ వ్యవస్థ పటిష్ఠతను నేర్పింది; కోవిడ్ మహమ్మారి డిజిటల్ విప్లవానికి బీజం వేసింది. నేటి ఇంధన సంక్షోభం కూడా అదే అవకాశం -హరిత పరివర్తనను త్వరితపరిచేందుకు, మౌలిక సదుపాయాలను ఆధునీకరించేందుకు, తయారీరంగాన్ని పునరుజ్జీవింపజేసేందుకు ఇది ఒక చారిత్రక సందర్భం. కానీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే మూడు స్తంభాల సమన్వయం అత్యవసరం. స్టాగ్‌ఫ్లేషన్ అనేది అనివార్యం కాదు; అది మన నిర్ణయాల ఫలితం. వివేకవంతమైన విధానాలు, దృఢమైన రాజకీయ సంకల్పం, ప్రజల త్యాగ నిబద్ధతతో భారతదేశం ఈ అగ్నిపరీక్షను దాటి, మరింత బలమైన, స్వావలంబి, సుసంపన్న భారత్‌గా ఎదగగలదు.



# ఏసీ కాదు.. నిద్ర ముఖ్యం!

ఎండ మండుతోంది. నైట్ ఉక్కబోత. ఏసీ ఉంటే సరే, లేనివారికి నైట్ నిద్ర పెద్ద సవాలే. వేడికి తాళలేక మంచంపై అటూ ఇటూ దొర్లుతూ ఉదయం అలసిపోయి లేవడం సహజం. అయితే ఏసీ లేకున్నా.. ఉన్నంతలో హాయైన నిద్రకు కొన్ని మార్గాలున్నాయి. వేడి వాతావరణంలో శరీర ఉష్ణోగ్రతను అదుపులో ఉంచడానికి శరీరం ఎక్కువ శక్తి ఖర్చు చేస్తుంది. దాంతో పగటిపూట అలసటగా, నిద్రమత్తుగా అనిపిస్తుంది. కానీ ఆ నిద్రమత్తుకు లొంగిపోకుండా రాత్రివరకు ఆగడం ఉత్తమం. పగలు కునుకు తీస్తే రాత్రి నిద్ర రాదు. అలాగే వాతావరణం ఎంత వేడిగా ఉన్నా పడుకునే సమయం, పడుకునే ముందు చేసే అలవాట్లు మార్చకండి. శరీరానికి క్రమశిక్షణ అవసరం. టైమ్‌టేబుల్ తప్పితే నిద్ర దెబ్బతింటుంది.

గదిని చల్లగా ఉంచుకోవడం కూడా ముఖ్యమే. పగటిపూట కిటికీలకు కర్టెన్లు వేసి, సూర్యకాంతి గదిలోకి రాకుండా చూడండి. సాయంత్రం, రాత్రి సమయంలో కిటికీలు తెరిచి బయటి చల్లగాలి లోపలికి వచ్చేలా ఏర్పాటు చేసుకోండి. బెడ్‌షీట్ల ఎంపికలోనూ జాగ్రత్త. కాటన్ లేదా తేలికపాటి ఫ్యాబ్రిక్‌తో చేసినవి ఎంచుకోండి. ఇవి చెమటను పీల్చుకుంటాయి. రాత్రిపూట గది ఎంత వేడిగావున్నా మన శరీర ఉష్ణోగ్రత నిద్రలో సహజంగానే తగ్గుతుంది. అందుకే కొన్నిసార్లు ఉదయం లేచేటప్పుడు చల్లగా అనిపిస్తుంది. తేమ ఎక్కువగా ఉన్నప్పుడు చిన్న టేబుల్ ఫ్యాన్ కూడా ఎంతో ఉపశమనం. ఫ్యాన్ గాలి చెమటను ఆవిరి చేసి శరీర ఉష్ణోగ్రతను తగ్గించడంలో సహాయపడుతుంది. ఫ్యాన్‌లేని పక్షంలో హాట్ వాటర్ బాటిల్‌లో చల్లటి నీరు లేదా ఐస్ పెట్టి పక్కన ఉంచుకోవచ్చు. మరో సింపుల్ చిట్కా -సాక్స్‌లను కాసేపు ఫ్రిజ్‌లో పెట్టి, చల్లబడిన తర్వాత పడుకునే ముందు వేసుకోండి. కాళ్లు చల్లబడితే శరీరం మొత్తం చల్లబడుతుంది, నిద్ర సులభంగా పడుతుంది.

రోజంతా సరిపడా నీళ్లు తాగడం ముఖ్యం. అయితే పడుకోవడానికి ముందు మాత్రం ఎక్కువ నీరు తాగడం మంచిది కాదు. లేదంటే రాత్రిపూట పదే పదే బాత్రూమ్‌కు లేవాల్సి వస్తుంది. దాహం వేయకుండా, అలాగని తరచూ లేవాల్సిన అవసరం లేకుండా బ్యాలెన్స్ పాటించడం ముఖ్యం. పానీయాల ఎంపికలోనూ జాగ్రత్త అవసరం. కూల్‌డ్రింక్స్, కాఫీ, టీవంటి కెఫీన్ ఉన్న పానీయాలు రాత్రిపూట తాగకూడదు. ఇవి నాడీ వ్యవస్థను ఉత్తేజపరిచి నిద్రను దూరం చేస్తాయి. మద్యం తాగితే మత్తులో పడుకుంటాం. కానీ, నిద్ర నాణ్యత దెబ్బతింటుంది. మంచం మీద పడుకుని అరగంట దాటినా నిద్ర రాకపోతే లేచి తేలికపాటి పనులు చేయండి. పుస్తకం చదవడం, డైరీ రాయడం, బట్టలు మడతపెట్టడం వంటివి. నిద్ర వచ్చాక పడుకోండి. అంతేకానీ ఫోన్ పట్టుకున్నారో.. అంతే!. పిల్లల నిద్రపై కూడా ప్రత్యేక శ్రద్ధ అవసరం. వారు సాధారణంగా బాగానే నిద్రపోతారు. కానీ వేడి వాతావరణం, ఇంటి అలవాట్లు మారితే మాత్రం నిద్ర దెబ్బతింటుంది. ఎండాకాలంలో కూడా పిల్లల పడుకునే సమయం, స్నానం చేయించే సమయం మార్చకుండా రోజువారీ క్రమంలోనే కొనసాగించాలి. వేడి తట్టుకోలేరని పిల్లలకు చన్నీళ్లతో స్నానం చేయించడం తప్పు. చన్నీళ్లు రక్తప్రసరణను పెంచి శరీర ఉష్ణోగ్రతను పైకి తీసుకెళతాయి. గోరువెచ్చని నీరే మేలు. పసిపిల్లలకు తమకు వేడిగా ఉందో, చల్లగా ఉందో చెప్పడం రాదు కాబట్టి తల్లిదండ్రులు వారి శరీర ఉష్ణోగ్రతను అప్పుడప్పుడు పరిశీలిస్తుండాలి. పిల్లలు సుఖంగా నిద్రపోవడానికి గది ఉష్ణోగ్రత 16 నుంచి 20 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉండడం ఆదర్శం. చివరగా, ఎక్కువగా ఆందోళన చెందకండి. చాలామందికి మంచి ఆరోగ్యం కోసం రోజుకు 7-8 గంటల నాణ్యమైన నిద్ర అవసరం. ఇలా చేయగలిగితే.. ఏసీ లేకున్నా చల్లని, నాణ్యమైన నిద్ర మీ సొంతమవుతుంది.

# హరిత నైపుణ్యాల తరంగం!

*2028 నాటికి 73 లక్షల హరిత ఉద్యోగాలు భారత్‌లో ఆవిర్భవించనున్నాయన్నది ఒక అంచనా. కానీ 15-20 లక్షల నైపుణ్య నిపుణుల కొరత కూడా పొంచివుంది. భారత యువతకు ఇది అవకాశమా? అరిష్టమా!? నిర్ణయించుకోవాల్సిన సమయమిది!*



ప్రపంచం ఒక చారిత్రక మలుపు తిరుగుతోంది. శిలాజ ఇంధనాల యుగం ముగిసి, పునరుత్పాదక శక్తుల శతాబ్దం ప్రారంభమవుతోంది. ఈ మహా పరివర్తనకు ఇంధనం -'గ్రీన్ స్కిల్స్' అంటే హరిత నైపుణ్యాలు! సుస్థిరత, వనరుల సమర్థవంతమైన వినియోగం, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించే నైపుణ్యాలే ఇవి. సౌర, పవన, హరిత హైడ్రోజన్, ఎలక్ట్రిక్ వాహనాలు, వ్యర్థాల నిర్వహణ, సుస్థిర వ్యవసాయం, హరిత భవన నిర్మాణం -వీటన్నింటిలో ఈ నైపుణ్యాలే భవిష్యత్ ఉద్యోగాలకు పాస్‌పోర్ట్‌గా మారనున్నాయి. భారత్ సహా ప్రపంచమంతా హరిత ఆర్థిక వ్యవస్థవైపు వేగంగా అడుగులు వేస్తోంది.

**73 లక్షల కొలువులు -కానీ సగం ఖాళీగానే?**

ఎన్ఎల్‌బీ సర్వీసెస్ తాజా నివేదిక ప్రకారం 2027-28 నాటికి భారత్‌లో 7.29 మిలియన్ల (73 లక్షల) హరిత ఉద్యోగాలు ఆవిర్భవించనున్నాయి. 2047నాటికి ఈ సంఖ్య 3.5 కోట్లకు చేరినా ఆశ్చర్యం లేదు. అయితే ఇక్కడే అసలు సమస్య -హరిత నైపుణ్యాలకు డిమాండ్ సంవత్సరానికి 15-20శాతం పెరుగుతుంటే.. సరఫరా కేవలం 6-8శాతమే. ఫలితంగా 15నుంచి 20 లక్షలమంది నైపుణ్య నిపుణుల కొరత. బ్యాటరీ అనలిటిక్స్, హైడ్రోజన్ ఇంజినీరింగ్, ఈఎస్‌జీ డేటా సైన్స్‌వంటి ప్రత్యేక రంగాలలో 20-25శాతం కొలువులు భర్తీ కావడం లేదు.

**పాత నిర్వచనం మర్చిపోండి!**

చాలామందికి ఇప్పటికీ గ్రీన్ జాబ్స్ అంటే సోలార్ ప్యానెల్ ఇంజినీర్లే గుర్తుకొస్తారు. కానీ నేటి హరిత ఉద్యోగాల పరిధి అపారం. ఈఎస్‌జీ అనలిస్టులు (రూ.8-30 లక్షలు), క్లైమేట్ రిస్క్ మేనేజర్లు, కార్బన్ అకౌంటింగ్ నిపుణులు, గ్రీన్ ఫైనాన్స్ ప్రొఫెషనల్స్ (రూ.10-40 లక్షలు), గ్రీన్ హైడ్రోజన్ ఇంజినీర్లు (రూ.15-35 లక్షలు), ఈవీ డిజైన్ ఇంజినీర్లు, ఈఎస్‌జీ డేటా సైంటిస్టులు, ఏఐ/ఎంఎల్ ఎనర్జీ ఆప్టిమైజేషన్ ఇంజినీర్లు -ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఆశ్చర్యకరమైన విషయం -కొత్త హరిత ఉద్యోగాలలో 70శాతానికి టెక్ నైపుణ్యాలు తప్పనిసరి. ఏఐ, డేటా అనలిటిక్స్, జీఎస్ఐ, బ్లాక్‌చెయిన్ -వీటిని హరితజ్ఞానంతో మిళితం చేయగలిగితే ఉద్యోగ మార్కెట్‌లో మీరే రాజులు.

**'గ్రీన్ ప్రీమియం' -జీతాలు ఎగబాకుతున్నాయి!**

హరిత నైపుణ్యాలున్న వారికి సంప్రదాయ నైపుణ్యాల కంటే 12-30శాతం అదనపు వేతనం లభిస్తోంది. దీనినే 'గ్రీన్ ప్రీమియం' అంటున్నారు. 2026లో ఎంట్రీ లెవల్‌కు 12-15శాతం, మిడ్ లెవల్‌కు 18-22శాతం, సీనియర్ స్థాయికి 25-30శాతం జీత పెంపు ఉండనుందని అంచనా. ఆర్థిక సేవల రంగంలో 2024-25 మధ్య హరిత నియామకాలు 16.3శాతం పెరిగాయి -అన్ని రంగాలలో అత్యధికం.

కేంద్ర ప్రభుత్వం జాతీయ హరిత హైడ్రోజన్ మిషన్‌కు రూ.19,744 కోట్లు కేటాయించింది. 2030నాటికి 500 జీడబ్ల్యు పునరుత్పాదక శక్తి సామర్థ్యం లక్ష్యం. సెబి నిర్దేశించిన బీఆర్ఎస్ఆర్ నిబంధనలు టాప్ 1,000 లిస్టెడ్ కంపెనీలకు తప్పనిసరి. ఇవన్నీ హరిత ఉద్యోగాల వెల్లువకు పునాదులు. అయితే, ఇక్కడే విషాదకర వాస్తవం ఉంది. వర్సిటీల నుండి బయటకు వస్తున్న చాలామంది విద్యార్థులు ఈ నైపుణ్యాలతో సిద్ధంగా లేరు. చాలా కళాశాలలు సస్టైనబిలిటీని ఇప్పటికీ ఐచ్ఛిక సబ్జెక్టుగానే చూస్తున్నాయి. అయితే కొన్ని సంస్థలు దిశ చూపిస్తున్నాయి - ఢిల్లీ టెరి స్కూల్, ఐఐటీ మద్రాస్/ ఢిల్లీ, ఐఐఎస్‌సీ బెంగళూరు, ఐఐఎం అహ్మదాబాద్/ బెంగళూరు, ఎక్స్‌ఎల్ఆర్ఐ, నాల్సార్, టీఐఎస్ఎస్, అశోక, ఒపీ జిందాల్ యూనివర్సిటీలు ఈఎస్‌జీ, రెస్పాన్సిబుల్ బిజినెస్, క్లైమేట్ గవర్నెన్స్ కోర్సులు అందిస్తున్నాయి. కానీ వీటి ప్రాప్యత కొద్దిమంది ఉన్నత మధ్యతరగతి విద్యార్థులకే పరిమితం.

**మహిళలకు, చిన్న నగరాలకు అపూర్వ అవకాశం**

ప్రపంచవ్యాప్తంగా హరిత నైపుణ్యాలలో మహిళల వాటా కేవలం 10శాతం. కానీ 2026 ఇండియా స్కిల్స్ రిపోర్ట్ ప్రకారం మహిళల ఉద్యోగ సన్నద్ధత (54శాతం) తొలిసారిగా పురుషులను (51.5శాతం) మించింది. హరిత రంగంలోకి మహిళల ప్రవేశానికి ఇది చారిత్రక సందర్భం. మరో శుభ సంకేతం -విశాఖపట్నం, జైపూర్, ఇండోర్, కోయంబత్తూర్, భువనేశ్వర్‌వంటి టైర్-2 నగరాలు హరిత హబ్‌లుగా అవతరిస్తున్నాయి. 2028 నాటికి సృష్టికానున్న ఉద్యోగాలలో 35-40శాతం ఈ చిన్న నగరాలలోనే ఉండనున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు ఇది బంగారు అవకాశం.

**సంప్రదాయ పరిశ్రమల పరివర్తన**


తయారీ, బ్యాంకింగ్, ఐటీ, కన్సల్టింగ్, స్థిరాస్తి -అన్ని రంగాలూ హరిత నిపుణుల కోసం పోటీపడుతున్నాయి. 2025లో హరిత నైపుణ్యాలున్న వారిలో 53శాతం మంది అన్‌గ్రీన్ జాబ్ టైటిల్స్‌లో ఉన్నారంటే -సస్టైనబిలిటీ ఇప్పుడు ప్రత్యేక విభాగం కాదు, ప్రతి ఉద్యోగంలోనూ తప్పనిసరి అంశం.

**కర్తవ్యం -ఐదు తక్షణ చర్యలు**

ఒకటి -ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, లా, ఎకనామిక్స్ -ప్రతి కోర్సులో సస్టైనబిలిటీ తప్పనిసరి సబ్జెక్టుగా చేర్చాలి. రెండు -మార్కెట్ డిమాండ్‌కు తగినట్టు సిలబస్ ప్రతి ఆరు నెలలకు నవీకరించాలి; ఇంటర్న్‌షిప్‌లు తప్పనిసరి. మూడు -బ్యాటరీ అనలిటిక్స్, హైడ్రోజన్ ఇంజినీరింగ్‌వంటి ఖరీదైన కోర్సులు పేద, మధ్యతరగతి విద్యార్థులకు సబ్సిడీలతో అందుబాటులోకి తేవాలి. నాలుగు -హరిత పరివర్తనలో ఉద్యోగాలు కోల్పోయే బొగ్గు, పెట్రోలియం రంగ కార్మికులకు పునర్నైపుణ్య కార్యక్రమాలు. ఐదు -టైర్-2/3 నగరాల్లో గ్రీన్ స్కిల్ హబ్‌ల ఏర్పాటు.

**ముగింపు -ఎంపిక మనదే!**

భారత్ ఒక చారిత్రక సందిగ్ధ స్థితిలో ఉంది. ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా, 16శాతం గ్లోబల్ ఏఐ టాలెంట్ -ఈ రెండు బలాలతో హరిత విప్లవానికి భారత్ నాయకత్వం వహించగలదు. కానీ నైపుణ్య కొరతను సకాలంలో పూడ్చకపోతే, ఈ 73 లక్షల కొలువులు విదేశీ నిపుణుల చేతుల్లోకి జారిపోతాయి. చైనా, యూరప్, అమెరికాలు ఇప్పటికే తమ యువతను సన్నద్ధం చేస్తున్నాయి. మనం ఆలస్యం చేస్తే ఐటీ విప్లవంలో మనం పొందిన ఫస్ట్‌మూవర్ ప్రయోజనాన్ని హరిత యుగంలో కోల్పోతాం. భారత యువతా -రేపటి ప్రపంచం హరితంగా ఉండనుంది. ఆ ప్రపంచంలో మీరు సింహాసనంపై కూర్చుంటారా? సింహాసనంపై కూర్చున్నవాళ్లను చూసే ప్రేక్షకుడిగా మిగిలిపోతారా? ఎంపిక మీదే!!




లోపల ఒక గొంతు ఉంటుంది.. "నీవల్ల కాదు" అంటూ. మరో గొంతు ఉంటుంది.. "ఒక్కసారి చూద్దాం" అంటూ. రెండు గొంతుల్లో ఏది వింటావో.. అదే నీ జీవితాన్ని నడిపిస్తుంది. ఆ రెండో గొంతుకు మరింత బలం ఇవ్వడమే నీ మొదటి పని.

వర్షం పడగానే నది పొంగదు. నేల తడిసి.. నీరు ఇంకి.. చుక్కచుక్కగా చేరి.. అప్పుడు నది పరవళ్ళు తొక్కుతుంది. మనిషీ అంతే.. ఒక్కో ప్రయత్నం ఒక్కో చినుకు. ఓర్పుతో కూర్చున్నవాడికే జీవితమనే నది నిండుగా పారుతుంది.

-మహాదేవ

**వింతల్లో వింతలు**


# ఇదేం రోడ్డురా బాబూ!



చైనాలోని చాంగ్‌కింగ్‌లో ఉన్న "లింగ్‌పైషి" రోడ్డు పేరు వింటేనే డ్రైవర్లకు చెమటలు! రెండు కొండల మధ్య ఇరుక్కుపోయిన ఈ రోడ్డు, తియాన్‌పింగ్ గ్రామాన్ని బయటి ప్రపంచంతో కలుపుతుంది. కేవలం 453 మీటర్ల జిగ్‌జాగ్ సెక్షన్‌లో ఏకంగా 18 హెయిర్‌పిన్ మలుపులు! ప్రతి 25 మీటర్లకొకసారి మన వెహికల్ స్టీరింగ్ యోగా చేస్తుంది. మన కడుపు భరతనాట్యం చేస్తుంది. కొన్ని చోట్ల 36శాతం ఏటవాలు.. మామూలు హైవేల కంటే నాలుగు రెట్లు ఎక్కువ! ఫస్ట్ గేర్‌లో మాత్రమే నడపాలి, లేకపోతే ఇంజిన్ మొరాయించడం ఖాయం. కేవలం 37 ఇళ్లల్లోని 137మంది గ్రామస్తుల కోసం ఇంత గొప్ప ఇంజనీరింగ్ రోడ్డు. ఇది చైనా స్టైల్! ఆకాశం నుండి చూస్తే రోడ్డులా కాదు, కొండలమధ్య కట్టిన డ్యాంలా అనిపిస్తుంది.

## 'హనుమాన్'
# 3డిలో వచ్చేసింది!

మొత్తం ఇండియన్ సినిమా దగ్గర రేర్‌గా టచ్ చేసిన సూపర్ హీరో జానర్ లో హిట్స్ చాలా తక్కువ. అలాంటి సూపర్ జానర్ లో యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో తేజ సజ్జ హీరోగా దర్శకుడు ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన సూపర్ హీరో చిత్రం 'హను మాన్' కొత్త ట్రెండ్‌ని సెట్ చేసింది. పాన్ ఇండియా లెవెల్లో ఊహించని బ్లాక బస్టర్ గా నిలిచి తెలుగు సినిమా నుంచి వచ్చిన మొదటి సూపర్ హీరో సినిమానే ఒక బ్లాస్ట్ గా నిలిచింది. అలా గత 2024 సంక్రాంతి బరిలో వచ్చిన ఈ సినిమా 350 కోట్లకి పైగా గ్రాస్ ని నమోదు చేయడమే కాకుండా ఈరోజుల్లో కూడా భారీ లాంగ్ రన్ ని అందుకొని సంచలనం సెట్ చేసింది. మరి అలాంటి ఈ సినిమా మళ్ళీ థియేటర్స్ లో విధ్వంసం చేసేందుకు రాబోతుంది. అయితే ఇది మామూలు రిలీజ్ కాదు ఈసారి హను మాన్ 3డి వెర్షన్ లో ఈ జూన్ 25న గ్రాండ్ గా రీరిలీజ్ చేస్తున్నట్టుగా మేకర్స్ ఖరారు చేశారు. తెలుగు సహా హిందీ రెండు భాషల్లో ప్రస్తుతానికి మేకర్స్ కన్ఫర్మ్ చేయగా ఇది మాత్రం హను మాన్ సినిమా లవర్స్ కి ఒకింత బిగ్ అండ్ సర్ప్రైజింగ్ అప్డేట్ అనే చెప్పొచ్చు. మరి ఈసారి రీరిలీజ్ లో ఎలాంటి రెస్పాన్స్ ని ఈ చిత్రం అందుకుంటుందో చూడాలి. ఇక ఈ చిత్రంలో అమృత అయ్యర్ హీరోయిన్ గా నటించగా గౌర హరి సంగీతం అందించారు. అలాగే ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహించారు.




## పోస్టర్!




# లెజెండరీ హీరోని కలిసి ఎమోషనల్!



మలయాళ సినిమా దగ్గర ఉన్నటువంటి సీనియర్ అండ్ స్టార్ నటుల్లో మమ్ముట్టి కూడా ఒకరు. తనదైన ఈజ్ నటనతో ఇప్పటికీ ఛార్మ్ లుక్‌ని మైంటైన్ చేస్తూ బాక్సాఫీస్ దగ్గర సక్సెస్ ఫుల్‌గా దూసుకెళు న్నారు. అయితే లేటెస్ట్‌గా ప్రముఖ నటి రేణు దేశాయ్ మమ్ముట్టితో కలిసి దిగిన ఓ పిక్‌ని షేర్ చేసుకొని తన ఆనందాన్ని ఆమె వ్యక్తం చేశారు. మమ్ముట్టితో దిగిన సెల్ఫీ షేర్ చేసుకొని ఇది నాకొక క్రేజీ ఫ్యాన్ మూమెంట్ అంటూ ఆమె ఎగ్జైట్మెంట్ కనబరిచారు.

సర్‌తో కొన్ని నిమిషాలు సమయం గడపడం తన బకెట్ లిస్ట్ మూమెంట్స్‌లో ఒకటి ఫైనల్‌గా నెరవేరింది అని రేణు దేశాయ్ తెలిపారు. అలానే తాను కలిసిన అతి కొద్దిమంది మంచి మనుషులు, ఇంటెలిజెంట్ వ్యక్తుల్లో ఆయన కూడా ఒకరని ఆమె తెలిపారు. దీనితో ఈ పిక్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే ఈ ఇద్దరి కలయిక మామూలుగా జరిగిందేనా లేక ఏదన్నా సినిమాకి వర్క్ చేస్తున్నారా అనేది వేచి చూడాలి.

# ఓటిటి పార్ట్నర్‌ను లాక్ చేసుకున్న 'వీర భద్రుడు'!

కోలీవుడ్ స్టార్ నటుడు సూర్య హీరోగా త్రిష హీరోయిన్‌గా చాలా కాలం తర్వాత కలిసి నటించిన సినిమానే "వీర భద్రుడు". తమిళ్‌లో "కరుప్పు"గా తెరకెక్కి పలు వాయిదాలు తర్వాత ఎట్టకేలకి నిన్న శుక్రవారం థియేటర్స్‌లో విడుదలకి వచ్చింది. అయితే ఈ చిత్రం కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్‌కి దర్శకుడు ఆర్జే బాలాజీ ఫైనల్‌గా సాలిడ్ ట్రీట్‌ని అందించాడు. దీంతో భారీ బుకింగ్స్‌ని డే కి ఈ సినిమా నమోదు చేసింది. ఇక థియేటర్స్‌లో రెస్పాన్స్ ఇలా ఉంటే పోస్ట్ థియేట్రికల్ ఏ ఓటిటి ప్లాట్ ఫామ్‌లో సినిమా సందడి చేయనుందో లాక్ అయ్యింది. ఈ చిత్రాన్ని పాపులర్ స్ట్రీమింగ్ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో వారు సొంతం చేసుకున్నారు. సో థియేటర్స్‌లో రిలీజ్ తర్వాత ఈ చిత్రం అందులో సందడి చేయనుంది. ఇక ఈ చిత్రానికి సాయి అభ్యంకార్ సంగీతం అందించగా డ్రీం వారియర్ పిక్చర్స్ వారు సాలిడ్ నిర్మాణ విలువలతో ఈ చిత్రాన్ని నిర్మాణం వహించారు.



# వెంకీ, కళ్యాణ్‌రామ్ ప్రాజెక్ట్‌పై లేటెస్ట్ అప్డేట్!

మన టాలీవుడ్ నుంచి రానున్న క్రేజీ మల్టీస్టారర్ చిత్రాల్లో వెంకీ మామ అలాగే నందమూరి కళ్యాణ్ రామ్ కలయికలో తమ దర్శకుడు అనీల్ రావిపూడి కలయికలో చేస్తున్న సాలిడ్ ఎంటర్టైనర్ చిత్రం కూడా ఒకటి. ఈ కాంబినేషన్ అనౌన్స్ చేసినప్పుడే మంచి బజ్ ని సెట్ చేసుకుంది. ఇలా సినిమా షూటింగ్ ఇంకా మొదలు పెట్టుకోవాల్సి ఉండగా ప్రస్తుతం ఓ లేటెస్ట్ అప్డేట్ తెలుస్తుంది. దర్శకుడు అనీల్ అండ్ టీం సినిమా తాలూకా స్క్రిప్ట్ ని పూర్తి చేసే పనుల్లో ఉన్నారట. ప్రస్తుతం విశాఖపట్నంలో టీం మకాం వేసి స్క్రిప్ట్ పైనే సీరియస్‌గా వర్క్ చేస్తున్నారని తెలుస్తుంది. ఇది పూర్తయ్యాక ఇక సినిమా పట్టాలెక్కడమే బ్యాలన్స్ అట. ఈ గ్యాప్ లో వెంకీ మామ త్రివిక్రమ్ తో చేస్తున్న 'ఆదర్శ కుటుంబం' కూడా పూర్తి చేసుకోనున్నారు. ఇక వెంకీ మామ, కళ్యాణ్ రామ్, అనీల్ ప్రాజెక్ట్ ని సురేష్ ప్రొడక్షన్స్ మరియు జీ స్టూడియోస్ వారు సంయుక్తంగా నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.



# నాగ చైతన్య 'వృషకర్మ'పై లేటెస్ట్ అప్‌డేట్



అక్కినేని యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నాగ చైతన్య హీరోగా మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా దర్శకుడు కార్తీక్ వర్మ దండు తెరకెక్కిస్తున్న అవైటెడ్ థ్రిల్లర్ చిత్రమే వృష కర్మ. తండేల్, విరూపాక్ష హిట్స్ తర్వాత ఇద్దరి నుంచి వస్తున్న సినిమా కావడంతో దీనిపై మంచి అంచనాలు ఉన్నాయి. ఇక వాటికి తగ్గట్టుగా సాలిడ్ ప్లానింగ్‌తో షూట్‌ని మేకర్స్ పూర్తి చేసుకుంటూ వస్తున్నారు. ఇలా సినిమాపై కొత్త అప్డేట్ బయటకి వచ్చింది. కొన్నాళ్ల కితం రాజస్థాన్‌లో స్టార్ట్ చేసిన కీలక షెడ్యూల్ ని మేకర్స్ ఇప్పుడు విజయవంతంగా పూర్తి చేసేసారు. అక్కడ పలు కీలక ప్రాంతాల్లో సినిమాని షూట్ చేసినట్టు ఇపుడు తెలుస్తుంది. ఇక దీనితో పాటుగా పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా పూర్తవుతున్నాయట. ప్రస్తుతం సీజీ వర్క్స్ చేస్తూ ఇండియన్ సినిమా దగ్గర బెస్ట్ క్వాలిటీ విజువల్స్ కలిగిన మిస్టికల్ థ్రిల్లర్ ని మేకర్స్ ప్రామిస్ చేస్తున్నట్టు టాక్. మరి ఈసారి కార్తీక్ ఎలాంటి ట్రీట్ అందిస్తాడో చూడాలి.

# ఆహా ఓటీటీలోకి 'తిమ్మరాజుపల్లి టీవీ'..
## ఆసక్తికర విషయాలు పంచుకున్న నటుడు ప్రదీప్ కొట్టె!

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం సుమైర స్టూడియోస్‌తో కలిసి తన కేఏ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మించిన పీరియాడిక్ విలేజ్ డ్రామా 'తిమ్మరాజుపల్లి టీవీ'. వి.మునిరాజు దర్శకుడిగా పరిచయమైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. థియేటర్లలో ప్రేక్షకులను అలరించిన ఈ పల్లెటూరి కథ.. ఈ నెల 15వ తేదీ నుంచి ప్రముఖ ఓటీటీ సంస్థ 'ఆహా'లో డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. ఈ సందర్భంగా చిత్రంలో 'రాజప్ప' పాత్రతో అద్భుతమైన నటన కనబరిచి, మంచి గుర్తింపు తెచ్చుకున్న నటుడు ప్రదీప్ కొట్టె తన పదేళ్ల సినీ ప్రయాణంలోని ఒడిదొడుకులను, ఎమోషనల్ మూమెంట్స్‌ను పంచుకున్నారు.

**సాఫ్ట్‌వేర్ ఉద్యోగం నుంచి వెండితెర వరకు**

చిత్తూరు జిల్లా పళమనేరుకు చెందిన ప్రదీప్ కొట్టె.. చెన్నై, హైదరాబాద్‌లలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూనే యాక్టింగ్ వైపు అడుగులు వేశారు. హైదరాబాద్ వచ్చిన కొత్తలో షార్ట్ ఫిలిమ్స్ చేస్తూ, బీ స్టూడియోలో బషీర్ మాస్టర్ ఆధ్వర్యంలో నాటకాలు వేసేవారు. ఆ స్టేజ్ ఆర్ట్ చూసే దర్శకుడు మునిరాజు ఆయనను 'రాజప్ప' పాత్రకు ఆడిషన్ చేసి ఎంపిక చేశారు. అయితే ఈ జర్నీ అంత సులువుగా సాగలేదని ప్రదీప్ గుర్తు చేసుకున్నారు. గత పదేళ్లుగా వర్క్ ఫ్రమ్ హోమ్, లీవులు పెడుతూ అటు జాబ్‌ను, ఇటు సినిమాలను బ్యాలెన్స్ చేస్తూ వచ్చారు. ఈ ప్రయాణంలో తన భార్య ఇచ్చిన సపోర్ట్ అంతా ఇంతా కాదని, ఆమె ఫ్యామిలీ బాధ్యతలను భుజాన వేసుకోవడం వల్లే తాను కెరీర్‌పై ఫోకస్ పెట్టగలిగానని కృతజ్ఞత భావాన్ని చాటుకున్నారు.

**కన్నవారికి తెలియని రహస్యం**

నిర్మాత కిరణ్ అబ్బవరంతో ఉన్న పాత పరిచయాన్ని ప్రదీప్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తాము షార్ట్ ఫిలిమ్స్ చేసే రోజుల్లోనే కిరణ్‌కు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండేదని, సినిమాకు సంబంధించిన ప్రతి క్రాఫ్ట్ మీద పట్టు సాధించి ఆయన ఈ స్థాయికి చేరారని ప్రశంసించారు. ఇక సినిమా షూటింగ్ రోజుల్లో జరిగిన ఒక మెమరబుల్ మూమెంట్‌ను షేర్ చేస్తూ ఎమోషనల్ అయ్యారు. తాను నటన వైపు ఉన్న విషయం ఇంట్లో ఎవరికీ తెలియదని, కేవలం తన అక్కకు మాత్రమే తెలుసని చెప్పారు. షూటింగ్ జరుగుతున్న సమయంలో తన అక్క.. తల్లిదండ్రులకు చెప్పకుండా లొకేషన్‌కు తీసుకువచ్చిందని, కన్నవారు తనను కెమెరా ముందు నటుడిగా చూసిన ఆ క్షణం జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకంగా నిలిచిపోతుందన్నారు. ప్రస్తుతం కొన్ని వైవిధ్యమైన కథలు వింటున్నానని, కేవలం అవకాశాల కోసం కాకుండా ఇంపాక్ట్ క్రియేట్ చేసే పాత్రల కోసమే ఎదురుచూస్తున్నట్లు ప్రదీప్ స్పష్టం చేశారు.



# 'పెద్ది' సాలిడ్ ట్రైలర్ కట్ మొత్తం మార్చేస్తుందా!

మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు బుచ్చిబాబు తెరకెక్కించిన అవైటెడ్ సినిమానే పెద్ది. గ్రాండ్ గా విడుదలకి రాబోతున్న ఈ సినిమాకి ఇప్పుడు అన్నీ క్లియర్ అవుతున్నాయి. ఇక ఈ నేపథ్యంలో సినిమా ట్రైలర్ పట్ల భారీ హైప్ నెలకొంది. ఈ 18న విడుదల కానున్న ట్రైలర్ కి సంబంధించి కొన్ని ఆసక్తికర విషయాలు ఫ్యాన్స్ ని మరింత ఎగ్జైట్ చేస్తున్నాయి. ట్రైలర్ మాత్రం ఫుల్ పాకెడ్ గా ఎవరూ ఊహించని రీతి విజువల్స్ తో సర్ప్రైజ్ చేస్తుంది అని తెలుస్తోంది. ఇది వరకు వచ్చిన గ్లింప్స్ టీజర్ లు కి మించి ఎన్నో రెట్లు ట్రైలర్ తాలూకా విజువల్స్ ఆశ్చర్య పరుస్తాయని తెలుస్తోంది. ఇలా ట్రైలర్ వచ్చాక మాత్రం పెద్ది అంచనాలు మొత్తం మార్చేస్తుంది అని తెలుస్తోంది. సో బుచ్చిబాబు ఏం ప్లాన్ చేసాడు అనేది ఈ 18తో ఒక క్లారిటీ వచ్చేస్తుంది. ఇక ఈ చిత్రానికి ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు అలాగే వృద్ధి సినిమాస్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ జూన్ 4న గ్రాండ్‌గా ఈ సినిమా విడుదల కాబోతోంది.

